VISALAANDHRA Phone No 75301 **** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 285 | విజయవాడ 10—2—1977 గురువారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	తపాలాద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అత్యల్పంగా చందా వెల్లించినవారికి మాత్రమే వర్తించును

ఉచితంగా మీకో పుస్తకం!!!

ముచ్చటైన మూడు రంగులలో ఆకర్షణీయంగా ముద్రింపబడి భగవత్స్వరూపుడైన ఎన్టీఆర్ జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే ఓ అందమైన పుస్తకం మీరు ఉచితంగా పొందదలచుకుంటే. మీ చిరునామా మాకు శీఘ్రమే తెలుపండి పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి మీకా పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఎస్. జాన్‌డేవిడ్ (V A) పోస్టుబాక్స్ నెం 12.
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

లోక్‌సభ ఎన్నికల్లో ప్రగతిశీల, ప్రజాతంత్రశక్తులను గెలిపించండి

పది అంశాలుగల భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదలచేస్తూ శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

ప్రజాస్వామ్య, దేశభక్తియుత, ప్రగతిశీలశక్తులకు-ప్రతీపశక్తులకుమధ్య జరిగే ఈ పోరాటఫలితం దేశ భవితవ్యానికి నిర్ణయాత్మకంగా వుంటుందని వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9

లోక్‌సభ ఎన్నికల్లో ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులను గెలిపించవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ నేడు ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ప్రజాస్వామ్య, దేశభక్తి యుత, ప్రగతిశీల శక్తులకు – ప్రతీపశక్తులకు మధ్య సాగే యీ పోరాట ఫలితం దేశ భవిష్యత్తుకు నిర్ణయాత్మకమైన అంశంగా వుంటుందని భారత కమ్యూనిస్టుపార్టీ స్పష్టీకరించింది.

పది అంశాలుగల ఎన్నికల ప్రణాళికను భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు పత్రికా గోష్ఠిలో విడుదల చేశారు

భారతదేశం సాధించిన గొప్ప ప్రయోజనాలు ప్రమాద స్థితిలో వున్నాయని, వాటిని సంరక్షించాలని ఎన్నికల ప్రణాళిక విజ్ఞప్తి చేసింది. జాతి ప్రగతిశీల లక్ష్యాలను, [illegible] పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలను ముందుకు [illegible] పోవాలని పిలుపు యిచ్చింది.

[illegible] కమ్యూనిస్టుపార్టీ 10 అంశాల ఎన్నికల ప్రణాళిక [illegible]. [illegible]మ్యాన్ని పరిరక్షించి విస్తరించడానికి ప్రజల జీవన పరిస్థితులకు హామీ కల్పించి వాటిని అభివృద్ధి పరచడానికి జాతీయ ఆర్థికాభివృద్ధికి అవసరమైన సుస్థిర పరిస్థితులను సృష్టించడానికి పోరాడేందుకు కమ్యూనిస్టుపార్టీని ఎన్నుకోవాలని ప్రణాళిక [illegible] ఎన్నికల ప్రణాళిక ప్రజల మధ్య జరిగే పోరాటం మధ్య [illegible]

దేశం గొప్ప అభివృద్ధి సాధించడానికి సిద్ధంగా వున్నమాట వాస్తవమే అయినా దేశం భయంకరమైన ప్రమాద స్థితిలో కూరుకున్న పరిస్థితిలో వున్నవిషయంకూడా నిజమే అని ప్రణాళికలో హెచ్చరించారు.

ప్రజాస్వామ్య, దేశభక్తియుత, ప్రగతిశీల శక్తులు, మరోవైపు ప్రగతి విరోధక శక్తులకు మధ్య జరిగే పోరాటం మధ్య [illegible] దేశ భవిష్యత్తుకు నిర్ణయకారంగా వుండగలదని స్పష్టీకరించారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులకు అనుకూలంగా స్పష్టమైన ప్రజా తీర్పు దేశభవిష్యత్తుకు, ప్రజల భవిష్యత్తుకు అత్యంత ప్రాముఖ్యం.

10 అంశాల ప్రణాళికలో అత్యవసర పరిస్థితి ఎత్తివేత డిమాండ్‌కు ప్రథమస్థానం ఇచ్చారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రథమ దశలో కొన్ని విజయాలు సాధించబడిన మాట నిజమే కానీ, అనంతరం కలవరపాటు కలిగించే ప్రతికూల ఆక్షణాలు వ్యక్తమయ్యాయని తెలిపారు.

అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం, కార్మికవర్గానికి హామీగల బోనస్, ఆహార ధాన్యాలు, అత్యవసర సరుకుల బోకు వాణిజ్యం స్వాధీనం, తొలి, పంచదార, విదేశ ఔషధ పరిశ్రమలు, అన్ని బ్యాంకింగ్ సంస్థల జాతీయకరణ డిమాండ్లు ప్రణాళికలో పేర్కొన్నారు

దేశం సాధించిన గొప్ప ప్రయోజనాలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి దాపురించిందని, ఆ ప్రయోజనాలను కాపాడుకుని ముందుకు తీసుకుపోవాలని దేశం అవలంబించే ప్రగతిశీల లక్ష్యాలవిధానాలను, పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థను దేశ ఆర్థిక విధాన పంథాను సంరక్షించుకొని ముందుకు తీసుకెళ్ళాలని ప్రణాళిక ప్రజలకు గుర్తు చేసింది.

జనతాపార్టీతో పొత్తు ప్రశ్నే లేదు

కమ్యూనిస్టుపార్టీ వైఖరిపై శ్రీ చండ్ర రాజేశ్వరరావు పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

జనతా పార్టీతో కమ్యూనిస్టు పార్టీ ఎటువంటి ఎన్నికల పొత్తు లేక సర్దుబాట్లు చేసుకోదని ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ పునరుద్ఘాటించారు.

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళికను పత్రికలకు విడుదల చేసిన శ్రీ రాజేశ్వరరావు పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ జనతా పార్టీ కొత్త మునుగులో 19 1 నాటి మహత్తర కూటమి పునర్ ఆవిర్భావంగా కమ్యూనిస్టు పార్టీ చూస్తున్నదని చెప్పారు.

జనతా పార్టీకి మొత్తం మీద ఖచ్చితమైన నిర్మాణ నమూనాలేమి లేవని చెప్పారు. కేవలం ఎన్నికలకోసం అనేక పార్టీలు ఒక చోటకు చేరాయి. ఎన్నికల తర్వాత ఏం జరుగుతుందో మనమే చూడగలం" అని శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

రియాద్‌లో అల్జీరియా విదేశాంగ మంత్రి

రియాద్, ఫిబ్రవరి 9

అల్జీరియా విదేశాంగ మంత్రి అబ్దుల్ అజీజ్ బిన్ బౌటీ అల్జీరియా రాజును కలిసి ఆయనకు అల్జీరియా అధ్యక్షుని సందేశం అందచేశారు.

సూత్రబద్ధమైన ప్రాతిపదికగా కాంగ్రెస్‌తో ఎన్నికల సర్దుబాట్లు

పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సుముఖత

చండీఘర్, ఫిబ్రవరి 9

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రీయ వ్యక్తి ప్రజాస్వామిక శక్తులు ముందుకు పోవడానికి లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసుతో సూత్రబద్ధమైన సర్దుబాట్లకు పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సుముఖంగా వుంది

కాంగ్రెసతో చర్చల సందర్భంగా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు అనుసరించిన పై తీరిని సమితి ఆమోదించి సర్దుబాట్లపై తుది నిర్ణయం తీసుకోవడానికి అయిదుగురు సభ్యులతో ఉప సంఘానికి అనుమతించింది.

ఈ ఉప సంఘంలో పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ మల్హోత్రా సహాయ కార్యదర్శులు శ్రీ తులసిరామ్ శ్రీ మదన్ లాల్ రధి, పార్లమెంట్ సభ్యులు శ్రీ జగ్‌జిత్‌సింగ్ అనంద్, కమ్యూనిస్టు జానత సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సత్యపాల్ డాంగ్ లున్నారు.

అకాలీ జనతాపార్టీ సంకీర్ణ మునుగు తగిలించుకున్న అకాలీ. జనసంఘాలపట్ల అప్రమత్తంగా వుండాలని వామపక్ష కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రజలను హెచ్చరించింది.

కర్ణాటకలో 5 స్థానాలకు ముస్లింలీగ్ పోటీ

బెంగళూరు ఫిబ్రవరి 9

కర్ణాటకలో అయిదు లోక్‌సభ స్థానాలకు పోటీ చేయాలని ముస్లింలీగ్ కృష్ణకరణ నిర్ణయించింది. బెంగుళూరు ఉత్తరం బెంగుళూరు దక్షిణం, ధార్వార్ ఉత్తరం ధార్వార్ దక్షిణం కనకపూర్ లలో ముస్లింలీగ్ పోటీ చేస్తుంది

ప్రగతిశీల ప్రజాస్వామిక సెక్యులర్, భావజాల సారూప్యతగల ప్రతిపక్ష పార్టీలతో పొత్తు కోరాలని ముస్లింలీగ్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

ప్రగతి - అల్లర్లు

లోక్‌సభ ఎన్నికలలో ప్రధాన సమస్య ప్రగతి లేదా అల్లర్లు గందరగోళం అన్న అంశంగా వుంటుందని రాజ్యసభ సభ్యులు భారతీయ గ్రామీణ కార్మిక సమాఖ్య ఉపాధ్యక్షుడు కార్యదర్శి శ్రీ ఎస్ దత్ చెప్పారు

అసరిత్య శక్తులు విజయం సాధిస్తే మొదటగా కార్మికవర్గం, గ్రామీణ పేదలు బలి కావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

వ: హిళా ఓటర్లు ఎక్కువగావున్న కేరళ

తిరువనంతపురం, ఫిబ్రవరి 9

కేరళలో మహిళా ఓటర్లు పురుషులకన్నా దాదాపు 1.16 లక్షల మంది ఎక్కువ వున్నారు.

రాష్ట్రంలో మొత్తం 1,14,12,612 మంది ఓటర్లు వున్నారని, అందులో 56.48 లక్షల మంది పురుషులు, 57.64 లక్షల మంది మహిళా ఓటర్లు వున్నారని గత సంవత్సరం ఆగస్టు 16 న సవరించి తుది సారిగా ప్రచురించిన ఓటర్ల జాబితావల్ల తెలుస్తున్నది.

రాష్ట్రంలోని 20 లోక్‌సభ నియోజకవర్గాలలో 12 నియోజకవర్గాలలో మహిళా ఓటర్లు ఎక్కువ వున్నారు. త్రిచూర్ లో మహిళా ఓటర్లు 2 31 115 కాగా పురుషులు 2,55,869 మంది మాత్రమే వున్నారు.

కాలికట్, ఎర్నాకుళం, మువత్తుపూజ, కొట్టాయం, ఇడిక్కి, అదూర్, క్విలన్, తిరువనంతపురం నియోజక వర్గాలలో పురుష ఓటర్లు ఎక్కువ సంఖ్యలో వున్నారు.

ఇండిపెండెంటుగా శ్రీ ఎలమంద చౌదరి

నరసరావుపేట నియోజకవర్గంనుండి పోటి

నరసరావుపేట, ఫిబ్రవరి 9

నరసరావుపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ చింతేటి ఎలమందచౌదరి పోటీ చేయనున్నారు.

ఈనెల 6 వ తేదీన పిడుగురాళ్ళలో జరిగిన సమావేశంలో 35 మందితో ఎన్నికల కమిటిని ఏర్పాటుచేశారు. కమిటి అధ్యక్షులుగా శ్రీ బండారువల్లి నైదులు, కార్యదర్శిగా శ్రీ బండ్లా నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు.

శాల్యూట్‌తో సోయుజ్ అనుసంధానం

మాస్కో ఫిబ్రవరి 9

మొన్న అంతరిక్షంలోకి ప్రయోగించబడిన సోయుజ్-24 నిన్న శాల్యూట్-5 తో అనుసంధానించబడింది.

శాల్యూట్ తో అనుసంధానించబడింది కాబట్టి సోయుజ్ 24 లోని వ్యోమగాములు కొన్ని వారాలు లేక మాసాలపాటు అంతరిక్షంలో వుండవచ్చునని తెలుస్తున్నది.

కీలకాయుధ పరిమితి పై సోవియట్‌తో ఒప్పందానికి కార్టర్ సుముఖత

వాషింగ్టన్, ఫిబ్రవరి 9

కీలకాయుధాల పరిమితిపై సోవియట్ యూనియన్‌తో త్వరగా ఒప్పందం సాధించేందుకు సిద్ధంగా వున్నానని అమెరికా అధ్యక్షులు జిమ్మీ కార్టర్ ప్రకటించారు.

రెండు వారాల క్రితం అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించిన కార్టర్ మొదటిసారిగా పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ మిస్సైల్, డాక్ పైర్ బాంబర్లను మినహాయించడం ద్వారా కీలకాయుధాలపై ఒప్పందం సాధించవచ్చుననే అభిప్రాయాన్ని కార్టర్ వ్యక్తం చేశారు.

మధ్య రకం యస్. యు.20 మిస్సైల్‌ల ఉత్పత్తిని, రవాణాను సోవియట్ యూనియన్ నిలుపు చేయాలని కోరారు. ఈ అభ్యర్థనను సోవియట్ యూనియన్ అంగీకరిస్తే అమెరికా మోబిలా అనే మిస్సైల్ ఉత్పత్తి నిలుపు చేస్తుందన్నారు.

అణ్వాయుధాలకు సంబంధించి అమెరికా దీర్ఘకాల వైఖరి పూర్తి అయిందన్నారు.

అణు ప్రయోగాలు నిర్వహించవలసిన అవసరం వున్నదని తాను భావించటం లేదన్నారు.

రెండు వర్షాలు, మూడు నాలుగు సంవత్సరాలపాటు అణు పరీక్షలపై నిషేధం విధించుకోవాలని [illegible]. అణ్వాయుధాలకు సంబంధించి అమెరికా యే అధిక్యంలో వున్నానేది అన్న అంశాన్ని అనుసరించి అణ్వాయుధ దాడిలో అక్షలాది మందిని ఒక్కసారి చంపగల తంతగల ఆయుధాలు అమెరికా, సోవియట్ లవద్ద వున్నాయన్నారు.

కీలకాయుధాల పరిమితి ఒప్పందాన్ని సాధ్యమైనంత త్వరలో చేసుకునేందుకుగాను ప్రస్తుత దశలో క్రుయిజ్ మిస్సైల్, బ్యాక్ పైర్ బాంబర్లను మినహాయించేందుకు సిద్ధంగా వున్నానన్నారు. అయితే యస్ యస్-20 మిస్సైల్‌ల ఉత్పత్తికి సోవియట్ స్వస్తిచెప్పాలని ఆయన కోరారు.

అతి ప్రమాదకరమైన "కాంటర్‌షన్ బాంబులను ఇజ్రాయిల్‌కు అమ్మే విషయాన్ని పునఃపరిశీలించగలనని ఆయనన్నారు. ఈ బాంబులను అమ్ముతామని గతంలో హామీ యిచ్చారు.

అయితే ఈ విషయమై వచ్చే వారంలో నిర్ణయం తీసుకుంటానని కార్టర్ తెలిపారు

సోవియట్‌లో మానవ హక్కుల సమస్యను, కీలకాయుధాల పరిమితి చర్చలతో మిళితం చేయాలనే మాజీ విదేశాంగ మంత్రి కిసింజర్ సిద్ధాంతాన్ని తాను అమోదించలేనన్నారు.

మానవ హక్కుల విషయం గురించి తాను గట్టిగా మాట్లాడుతానని, యీ విషయాన్ని సోవియట్ నాయకులకు కూడ ముందే తెలియచేశానని కార్టర్ చెప్పారు.

సంక్షిప్తవార్తలు

ఇజ్రాయిల్ ప్రకటనపై వివరణ వాల్డీమ్ చెల్లడి

అమ్మాన్, ఫిబ్రవరి 9

పశ్చిమాసియా శాంతి చర్చల రంగంలో ఐ. రా. న. కు పాత్ర కల్పించాలన్న ఉద్దేశం తమకులేదని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి యిగల్ అలాన్ చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటన విషయమై తాను వివరణ కోరబోతున్నా నని ఐ. రా. న. ప్రధాన కార్యదర్శి కుర్ట్ వాల్డీమ్ విన్న ఇక్కడ అన్నారు.

అమ్మాన్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన పైవిషయం తెలిపారు.

జెనీవా చర్చల పునఃప్రారంభ కార్యక్రమంలో భాగంగా అయన తోర్డాన్ ప్రధానితో చర్చలు జరపడానికి అమ్మాన్ చేరుకున్నారు.

ఆయన నేటి రాత్రి తోర్డాన్ ప్రధాని మరాద్ బద్రాకాతో చర్చించ వలసి వున్నది.

అనంతరం ఆయన తోర్డాన్ యువరాజుతో కూడా చర్చిస్తారు.

పి. ఎల్. ఓ. కు పరిశీలక హోదా

వియన్నా, ఫిబ్రవరి 9

ఐరాసకు చెందిన పారిశ్రామిక అభివృద్ధి సంస్థలో పాలస్తీనా విముక్తి సంస్థకు పరిశీలక హోదా నిచ్చారు.

దీనితో వియన్నాలో పి.ఎల్.ఓ. ఆఫీసు ఏర్పాటు చేయడానికి అవకాశం చిక్కుతుంది.

సాదత్ తొలగింపుకు కుట్ర?

కైరో, ఫిబ్రవరి 9

గత నెలలో ఆహార సమస్య పై ప్రదర్శనలు పూరేగింపులు నిర్వహించినకారణంగా అధికారం నుంచి తొలగించడానికి కుట్ర పన్నారని ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ అన్నారు.

మూడు బోయింగ్-737 విమానాల కొనుగోలు

—కేంద్ర ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

మరో మూడు బోయింగ్ 737 విమానాల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది

వీటి కొనుగోలుకు రు. 30.55 కోట్లు వ్యయమవుతుంది. యిందులో రు. 28.11 కోట్లు విదేశీ మారకద్రవ్యం అవసరం. ఈ విమానాలు 1977–78 మధ్యలో రావచ్చునని భావిస్తున్నారు.

ఈ విమానాల కొనుగోలు ఇండియన్ ఎయిర్ లైన్స్ అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించబడ్డాయి ఇవి మొదట బొంబాయి. భావనగర్, బొంబాయి, కొచ్చిన్, బొంబాయి. మంగుళూరు, కలకత్తా - అగర్తల - కలకత్తా - సిల్చార్, కలకత్తా - పోర్టు బ్లెయిర్ శ్రీనగర్ - లే మార్గాలలో నడుస్తాయి.

అకాలీదళ్ ఎన్నికల ప్రణాళిక

చండీఘర్, ఫిబ్రవరి 9

సెక్యులర్ ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ స్థాపనకు అకాలీదళ్ కట్టుబడి ఉన్నట్లు నేడిక్కడ విడుదల చేసిన అకాలీదళ్ ఎన్నికల ప్రణాళిక పేర్కొంది.

సీనియర్ అకాలీ నాయకుడు, అకాలీదళ్ ఎన్నికల ప్రణాళికా కమిటి అధ్యక్షులు శ్రీ బల్వంత్ సింగ్ నేడోక పత్రికా గోష్ఠిలో ప్రణాళికను విడుదల చేశారు.

మైనారిటీలకు భారత రాజకీయ వ్యవస్థలో తగిన స్థానం, గౌరవ ప్రతిష్ఠ కల్పించటానికి తద్వారా మెజారిటీవర్గాలలో సమాన స్థాయిలో జాతీయ జీవన స్రవంతిలో భాగస్వాములు కావడానికి అకాలీదళ్ ఎల్లప్పుడు నిర్విరామ పోరాటం జరిపిందని ప్రణాళిక పేర్కొంది.

మహారాష్ట్ర మంత్రిగా శ్రీ పి. కె. సావంత్ ప్రమాణ స్వీకారం

బొంబాయి, ఫిబ్రవరి 9

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షుడు శ్రీ పి. కె. సావంత్ నేడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఉదయం రాజభవన్‌లో జాతీయ గవర్నర్ శ్రీ ఆర్. యం. కాంత్వాల ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి శ్రీ యస్. బి. చవాన్, జాతీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. డి. తుల్జాపుర్కర్, లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఎ. యస్. సేగ్, జానసభ స్పీకర్ శ్రీ యస్. కె. వాంకడే, కాబినెట్ మంత్రులు హాజరయ్యారు.

మొరార్జీదేశాయ్‌తో మూడవసారి జస్వంత్‌చౌహాన్‌పోటీ

సూరత్, ఫిబ్రవరి 9

గుజరాత్‌లో సూరత్ నియోజకవర్గం [illegible] మొరార్జీదేశాయ్‌పై శ్రీ జస్వంత్ చౌహాన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారు.

శ్రీ చౌహాన్ మొరార్జీదేశాయ్‌పై యిదే నియోజకవర్గం నుండి పోటీ చేయడం యిది మూడవ సారి. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం యిది మొదటి సారి.

1962 లో కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి 89 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1967 లో కూడా పోటీచేసి 116 వేల తేడాతో ఓడిపోయారు.

1972 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా సూరత్‌లోఒక నియోజకవర్గంనుండి చౌహాన్ గెలుపొందాడు. అయితే 1975 లో పోర్బాన్దర్ నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

1971 లో సూరత్ లోక్‌సభ నియోజకవర్గంలో మొరార్జీదేశాయ్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గోవర్ధన్‌దాస్ చోకీదాలాను 31 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

మొత్తం 542 సీట్లకు ఉమ్మడిగా పోటీ

జగ్‌జీవన్‌రామ్, మొరార్జీల ప్రకటన

కలకత్తా ఫిబ్రవరి 9

ప్రతిపక్షాలతరఫున జనతాపార్టీ కాంగ్రెస్ పర్ డెమొక్రసీ వామపక్ష పార్టీలు వచ్చే లోక్‌సభ ఎన్నికలలో సిక్కిం, అరుణాచల ప్రదేశ్ వంటి సరిహద్దు ప్రాంతాలలో కొద్ది స్థానాలు మినహా మొత్తం 542 స్థానాలకు పోటీ చేస్తాయి.

జనతాపార్టీ - కాంగ్రెస్ పర్ డెమొక్రసీ పార్టీల అధ్యక్షులు శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీజగ్‌జీవన్‌రాంలు నేడిక్కడ పైవిషయాన్ని తెలిపారు.

ఢిల్లీనుండి భువనేశ్వర్ మరియు కలకత్తా విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల మధ్య సీట్ల పర్యాట్లపై చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే సర్దుబాట్లకు తుదిరూప మివ్వడం జరుగుతుందని వారు చెప్పారు.

ఎన్నికల రంగంలో ప్రతిపక్షాల మధ్య పూర్తి ఐక్యత వుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ప్రభుత్వాన్ని సరవడానికి అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు, కార్యక్రమాలు ప్రతిపక్షాల కున్నాయని. వాటిని ఒకటి రెండు రోజులలో విడుదలచేసే ప్రతిపక్షాల ఎన్నికల ప్రణాళికలలో చేర్చుతామని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

'భారత పరిస్థితులకు అనుగుణమైన సోషలిజం సాధించడం మా ఉద్దేశ్యం" అని ఆయన చెప్పారు.

ఎన్నికలు సక్రమంగా జరుగుతాయని ఎలాంటి అవరోధకలు జరగవని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎన్నికలు సక్రమంగా జరగవని నమ్మడానికి కారణాలేమీ లేవని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

భారత్‌లో ఎన్నికలు బ్రిటిష్ లేబర్‌పార్టీ హర్షం

లండన్ ఫిబ్రవరి 9

భారత ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని ప్రకటించడం వల్ల బ్రిటిష్ లేబర్ పార్టీ అంతర్జాతీయ కమిటీ నేడు హర్షిస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ ప్రకటన భారతీయులందరి ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించేదిగా వుంటుందని లేబర్‌పార్టీ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నదని ఆ తీర్మానం తెలిపింది.

అమెరికాలో అనావృష్టి

వినిమయ సరుకుల ధరలు పెరిగే ప్రమాదం

న్యూయార్క్ ఫిబ్రవరి 9

కాలిఫోర్నియా తోసహా అమెరికా పశ్చిమ ప్రాంత రాష్ట్రాల్లో తీవ్రమైన కరువు పరిస్థితి లేర్పడ్డాయి.

ఈ ప్రాంతంలో గత ఇరవై ఏళ్లుగా యింత తీవ్రమయిన అనావృష్టి ఎప్పుడూ ఏర్పడలేదు. అనావృష్టి మూలంగా ధాన్యం, పళ్ళు, కూరగాయలకు సంబంధించి పెట్టుబడాదారులకు నష్టం వుంటుందని అధికారుల ఆందోళన చెందుతున్నారు.

కరువుపరిస్థితి వలితంగావినిమయ సరకుల ధరలు విపరీతంగాపెరిగ వచ్చునని భయపడుతున్నారు.

అమెరికా పశ్చిమ ప్రాంత రాష్ట్రాల్లో తీవ్రమైన అనావృష్టి పరిస్థితి లేర్పడ్డాయి. తూర్పు ప్రాంత రాష్ట్రాల్లోనేమో తీవ్రమైన తుఫానుగాడ్పులు వీస్తున్నాయి తీవ్రమైన తుఫానుగాడ్పులవల్ల కొంతమంది మరణించినట్లు గూడా వార్తలు వచ్చాయి. కార్లల్లో వ్యక్తులు కార్లల్లోనే, ఇళ్ళల్లో వ్యక్తులు ఇళ్ళల్లోనే తుఫానుకు గడ్డకట్టుకుని చనిపోయారు.

తూర్పు ప్రాంతంలో తుఫానుగాడ్పులు తీవ్రత కొద్ది వారాల్లోనే తగ్గిపోయే సూచనలున్నాయి. కాని పశ్చిమ ప్రాంతంలో అనావృష్టి పరిస్థితిమాత్రం తగ్గిపోయే సూచనలు కనిపించడంలేదని సమాచార విశ్లేషకులు వ్రాస్తున్నారు.

సాధారణంగా అనియాలో కరువుపరిస్థితులు ప్రతి నలుగు అయిదు ఏళ్ళకొకమారు సంభవిస్తుండగా. అమెరికా ఖండంలో అయి ఇరవై ఏళ్ళకొకమారు సంభవిస్తూ వుంటాయి.

విశాలాంధ్ర

1977 ఫిబ్రవరి 10 గురువారం

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు: లజ్జాకరమైన దుశ్చర్యలు

దేశవ్యాపితంగా అమలు పరచబడుతున్న కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు సత్ఫలితాల మాట అటుంచి కుక్కమూతి పిందెలను మాత్రం కాయిస్తున్నాయనడానికి అనేక ప్రత్యక్ష నిదర్శనాలు కనపడుతున్నాయి. అందులో భాగమే మొన్న విజయవాడలో నోరు వాయిలేని 11 సంవత్సరాల బాలునికి బలవంతంగా కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్స చేయడంలాంటి లజ్జాకరమైన దుశ్చర్య; అనేకవోట్ల అర్హతే, డెబ్బై ఏండ్ల పండు ముసలులను నవయవ్వనులుగా భావించి శస్త్ర చికిత్సలను జయప్రదంగా అమలు పరచినతీరు; రైల్వేస్టేషన్లలోనో, బస్ స్టాండులలోనూవున్న అమాయక ప్రజలను లారీల మీద, వ్యాన్లమీద ఎక్కించుకవెళ్ళి పగలు రాత్రి అన్న విచక్షణ లేకుండా నిముషాలమీద సామూహికంగా అధికారులు జనాభా నియంత్రణ కార్యక్రమాలను నిర్వహించిన వికృత రూపాల పరాకాష్ట.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ప్రారంభించిననాటి నుండి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహమ్మద్ దగ్గరనుండి రాష్ట్ర మంత్రులు, యితర అధికారుల వరకు ఎలాంటి నిర్బంధ పద్ధతులను సహించేదిలేదని పదేపదే హెచ్చరించారు. చివరకు మొన్న కాంగ్రెస్ పార్టీ విడుదలచేసిన ఎన్నికల ప్రణాళికలోకూడా యీ విషయం స్పష్టీకరించబడింది. అతి సున్నితమైన యీ సమస్యను బండతనంగా, మొండితనంగా కాక చైతన్యవంతులను, విద్యావంతులను చేసిన తర్వాత ఒప్పించి నిర్వహించాలని చెబుతున్నారు. పైగా దేశవ్యాపితంగా లక్ష్యాన్నిమించి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయని అధికారులే చెబుతున్నారు. 1976-77 సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకొన్న 40 లక్షల పై చిలుకు శస్త్ర చికిత్సల స్థానే 1976 చివరకే 70 లక్షల శస్త్ర చికిత్సలు జరిగాయి అలాగేమన రాష్ట్రంలో కేంద్రంనిర్ణయించిన4 లక్షల లక్ష్యంమించి పోయింది. ఆరులక్షలు ఆపైన లక్ష్యాన్ని నిర్ణయించి అమలు జరుపుతున్నారు. ఇంత పెద్దఎత్తున జరిగినా అధికారులకు సంతృప్తి కలగలేదా? సంతృప్తి కలిగకపోతే ప్రజలను విద్యావంతులనుచేసి నిర్వహించాల్సిన కార్యక్రమాలను మూగ జీవులైన పశువుల పట్ల ప్రవర్తించే విధంగా మొరటుగా నీతి బాహ్యమైన పద్ధతులతో యీ 'కోత' కార్యక్రమాన్ని నిర్వహించడం లజ్జాకరంగా వుండదా? ఇలాంటి దౌర్జన్యపూరితమైన విధానాన్ని అవలంబించబట్టే దేశంలో పలుచోట్ల ఉద్రిక్తలు కలిగాయి. కాల్పులు, మరణాల వరకు వచ్చింది. ఈ విషయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కూడా అంగీకరించవలసి వచ్చింది.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు వెనుకబడి కుటుంబనియంత్రణ అనే ఏకైక కార్యక్రమం ముందుకు వచ్చిన ఫలితంగానే ఉద్రిక్తతలు, కలతలు విషమ పరిస్థితులు కలుగుతున్నాయని భారత కమ్యూనిస్టుపార్టీతోసహా ప్రజాతంత్రప్రగతిశీల శక్తులు నోరునెత్తిన పెట్టుకొని చెప్పాయి. కుటుంబనియంత్రణ ప్రతిఘటించాల్సింది కాదన్న అభిప్రాయంతోనే పలు రాష్ట్రాల్లో భారత కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు యీ కార్యక్రమంలో పాల్గొని అధికారుల మెప్పుకూడా పొందారు.

ఏమైనా విజయవాడ తదితర ప్రాంతాలలో జరిగిన అతి హేయమైన, జుగుప్సాకరమైన పద్ధతులతో జనాభా నియంత్రణ కార్యక్రమాలను సాగిస్తే అందువల్లవచ్చే దుష్పరిణామాలకు ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాల్సి వుంటుంది. పొంచి కూర్చున్న మతవాద, మితవాద శక్తులకు పండగ అవుతుంది. అడ్డదారులద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రయత్నిస్తే బెడిసికొట్టక మానదు. అందువల్ల ప్రభుత్వం యిప్పటికైనా కళ్ళు తెరచి అఘాయిత్యాలు, దౌర్జన్యాలు జరిగినచోట బాధ్యులైన వారిని శిక్షించాలి.

ధరల అదుపుకు కమ్యూనిస్టుపార్టీ పోరాటం

1976 మార్చి 26 వ తేదీన అన్ని సరుకుల టోకుధరల సూచీ282.4 పాయింట్లు వుంది కాని, 1976 సెప్టెంబరు 18వ తేదీకా అంతమైన వారంలో అది 315.7 కు పెరిగిపోయింది. అదు మాసాలలో ధరలసూచీ 12 శాతం పెరిగిపోయింది.

ధరలను అదుపులో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అప్పటినుండిమంత్రులు ఎంత పెద్దగా ప్రచారం చేస్తున్నా, ధరల సూచీ ఒకటి లేక రెండు పాయింట్లుమాత్రమే తగ్గింది ఇప్పుడు అదికూడా మామూలు స్థాయికి చేరుకుంది. 1976 డిసెంబరు 25 వ తేదీతో అంతమైన వారంలో 315.8 పాయింట్లకు పెరిగిపోయింది.

1976 వ సంవత్సరంలో ఆహార సరుకుల ధరలసూచీ 320.3 నుండి 344.3 కు పెరిగింది. భార్యతెల్లాల ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. వాటి ధరల సూచీ 1975 చివరకా 268.4 వుండగా, 1976 చివరకు 371.0 కు పెరిగింది. చక్కెర ధరల పెరుగుదల 292.4 నుండి 313.6కి పెరిగిపోయింది. బెల్లం ధరలు 219.6 నుండి 230.6 కి పెరిగింది.

ప్రభుత్వం ధరలనుఅదుపులోపెట్టేందుకై తీసుకొన్న అరకొర చర్యలవల్ల స్థిరమైన పరిణామాలు ఏవీ కలుగలేదు. ధరల పెరుగుదలకు వాస్తవ కారణమైన గుత్త పెట్టుబడిదారుల దోకు వ్యాపారస్తుల లాభార్జనా తృష్ణకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోలేదు.

ఉత్పత్తి పెరిగినా ధరలు తగ్గలేదు

ఉత్పత్తి పెరిగితే ధరలు వాటంతట అవే అదుపులోకి వస్తాయని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఉత్పత్తి పెరిగింది. అయినప్పటికీ ధరలు యింకా పెరుగుతూనే వున్నాయి.

గత సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎన్నడటికంటే ఎక్కువగా 1.18 కోట్ల టన్నులకు పెరిగింది. క్రయ శక్తి గోదాముల నిలువలు వివరీతంగా వున్నాయి. వాటిలో నిలువలు ఇప్పుడు తిరిగి 1.80 కోట్ల టన్నులకు పెరిగాయి అయినప్పటికీ ఆహార ధాన్యాల ధరలు పెరిగి పోయాయి.

1976 వ సంవత్సరం అధికార ఆర్థిక సమీక్షలో వాడకం పరుకులపై ప్రధానంగా పట్టా వ్యాపార పద్ధతులే ధరల పెరుగుదలకు కారణమని చెప్పవచ్చునని తెలియజేసింది.

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా కరెన్సీ ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన వివేదికలో ధరల పెరుగుదలను కృత్రిమంగా సృష్టించబడిన కొరత కారణమని, మార్కెట్టులోని పట్టా వ్యాపార శక్తులు ఆ ధరల పెరుగుదలను మరింతగా పెంచి వేశాయని తెలియజేసింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న మెతక వైఖరిని గుత్త పెట్టుబడి దారులు, దోకు వర్తకులు, దొంగ నిల్వ దారులు, దొంగ వర్తకులు వినియోగించు కోటమే అందుకు కారణం. వందల కాలంలో వారు ధరలు తగ్గించి రైతులను దోపిడీ చేస్తారు కృతిమ కొరత సృష్టించి, ధరలు పెంచివేసి వినిమయ దారులను పీడిస్తారు.

చక్కెర, బట్ట పరిస్థితి

చక్కెరను స్పష్టమైన ఉదాహరణగా తీసుకుందాం. చక్కెర యజమానులు చక్కెర మార్కెట్టు ధర కిలోకు 4.78 లకు పెంచివేయడానికి వీలుగా ప్రభుత్వంతో "బిచ్చిక" ఒప్పందం చేసుకున్నారు ఈ సీలింగు ధరే అసలు ధర అయిపోయింది.

బాలి బట్టలపై, వినియోగదారుల వద్ద నుండి ఎక్కువ డబ్బు వసూలు చేయకుండా ప్రభుత్వం స్టాంపింగ్ పద్ధతి ప్రవేశపెట్టింది. మిల్లు యజమానులు ధరల స్టాంపింగ్ వద్దతినే ధరలహెచ్చింపువర్గగా మార్చివేశారు వర్తకులతో వచ్చిన సమాదారం ప్రకారం ధరలు 15 శాతం నుండి 40 శాతం వరకు పెంచి చేశారు.

విపరీతమైన డబ్బు సరఫరాకు అనుగుణంగా ఉత్పత్తి పెంచకపోవడం ధరలు పెరుగుదలకు మరొక కారణం. 1976 మార్చి జూన్ నెలల మధ్య డబ్బు చెలామణీలో 1000 కోట్లరూపాయలు పెరిగి పోయింది.

రోటు ఆర్థిక విధానంవల్ల మాత్రమే కాదు బ్యాంకుల రుణాలవల్ల కూడా డబ్బు చెలామణీ పెరిగింది. 1976 లో బ్యాంకు రుణాలు రు. 1675 కోట్లు పెరిగాయి దీనికి పట్టా వ్యాపారానికి యిచ్చిన రుణాలే ఎక్కువ.

పైన్ము ఆఫ్ ఇండియా (డిసెంబరు 25) లాలా వ్రాసింది: "ఆహార ధాన్యాల రుణాలు చెల్లించడానికి బ్యాంకులు రుణాలు తీసుకున్నాయి కాని వాస్తవానికివాణిజ్య రుణాలు యివ్వడానికి ఆ సౌకర్యాన్ని వినియోగించుకున్నాయి."

కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

ఇడ్లెలు ప్రవేశపెట్టినప్పుడు, ఇడ్లెలు ప్రవేశపెట్టినట్లు తరిగి ధరల పెరుగుదలకే దారి తీస్తాయని భారత కమ్యూనిస్టుపార్టి హెచ్చరించింది. గుత్త పెట్టుబడిదారులను సంతృప్తిపరచటే ఎద్దతి వారి దాహం తీర్చడానికే ఉపయోగపడుతుందని చెప్పింది. సరిగ్గా యిదే జరిగింది.

ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగా ఇతర కమ్యూనిస్టుపార్టీయే గుర్తించింది. మే 9 వ తేదీన న్యూఏజ్ ధరలసూచీలో 2పాయింట్లు పెరిగినట్లు సూచించి, అది ఒక పద్ధతా అని అడిగింది. ఆ పద్ధతి కొనసాగుతోందని జూన్, జూలైలలో నొక్కి చెప్పింది.

ఆగస్టు 10 వ తేదీన, పార్లమెంటు వర్షాకాల సమావేశం ప్రారంభం రోజున ఉభయ సభలలోను ధరల పెరుగుదల సమస్యను కమ్యూనిస్టుపార్టీ సభ్యులు లేవనెత్తారు. ఇది సమస్యపై లోక్ సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా సావధాన తీర్మానం ప్రవేశపెట్టారు. వర్షాలు ఆలస్యంగా కురవడం ధరల పెరుగుదలకు కారణమని ప్రభుత్వం చెప్పే కారణం వాస్తవంకాదని మోసంతో కూడుకున్నదని ఆయన తెలిపారు.

ఆహార సరుకుల ధరలు పెరిగిపోతున్నాయనీ, ధరలు పెరుగుదలను అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా సెప్టెంబరు 12 వ తేదీ న్యూఏజ్ సూచించింది. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టపరంతం చేసి విస్తృత పరచవలసిందిగాను, అత్యవసర సరుకులు సరఫరాకు రేట్లకు సరఫరా చెయ్యవలసిందిగాను కమ్యూనిస్టుపార్టీ డిమాండు చేసింది.

కాని ప్రభుత్వం అటువంటి చర్యలేవీ తీసుకోలేదు. "పట్టి హెచ్చరికలు"చెయ్యడం, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు గ్రాములు సంపడం మినహా ధరలను అదుపులో పెట్టడానికి ఏవిధమైన చర్యలు తీసుకోలేదు.

న్యూఏజ్ అక్టోబరు 3 వ తేదీ సంచికలో ఆరు మాసాలలో టోకు ధరల సూచీ 315.7 పాయింట్లకు చేరిందని, 12 శాతం ధరల సూచీ పెరిగిందనీ ప్రకటించింది.

1976 అక్టోబరులో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ధరల రంగంలో వచ్చిన వ్యతిరేక అంశంవల్ల అత్యవసర పరిస్థితి సాధించిన ప్రయోజనం తుడిచిపెట్టుకు పోయిందని నొక్కి వక్కాణించింది. సవంబరు 15 వ తేదీ నుండి డిసెంబరు 31 వరకు ధరల పెరుగు ధరను అరికట్టవలసిందిగా కోరుతూను ఇతర తక్షణ ప్రజా సమస్యలపైనా జాతీయోద్యమం నిర్వహించవలసిందిగా పిలుపిచ్చింది

ఐదు డిమాండ్లు

ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగా కోరుతూ డిసెంబరు 6 వ తేదీన భారత కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాలు ఒక సంయుక్త ప్రకటన చేశాయి ఆ ప్రకటనలో ఐదు డిమాండ్లు ప్రకటించాయి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను విస్తృత పరచాలి, ఆహార ధాన్యాలు, భార్యతెల్లాలు వంటి అత్యవసర సరుకుల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలి; రైతులకు గిట్టుబాటు ధరలు లభించేటట్టు హామీ యివ్వాలి; కార్మికులకు బోనసు హామీ యివ్వాలి లాభాల్లో, లేఆఫులు ప్రకటించకుండా చర్యలు తీసుకోవాలి, జూట్, చక్కెర జూట్ మిల్లులను, విదేశీ మూలధన కంపెనీలను జాతీయం చెయ్యాలి.

డిసెంబరు 21 వ తేదీన పార్టీ, ప్రజాసంఘాల ప్రధానికి మెమోరాండం అందచేసి. అందులోని అంశాలను వివరించాయి అన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రులకు అదే కోర్కెలతో కూడిన మెమోరాండాలను అందచేశారు.

జనవరి 1 వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాల ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగా నినాదాలు యిస్తూ దేశవ్యాపితంగా నిరసన సభలు, ప్రదర్శనలు ఊరేగింపులు జరిపాయి.

శాంతియుతంగా ఉద్యమ నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటూండగా, దేశద్రోహ పార్టీ కార్యకర్తలను (ఉత్తర ప్రదేశ్‌లోనే 427 మందిని) అరెస్టు చేశారు.

ఈ ఉద్యమాన్ని మొగ్గ ముందుకు తీసుకుపోవడానికి బెంగుళూరులో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశం వత్తకాన్ని రూపొందించింది. ఎన్నికల మూలంగా ఆ కార్యక్రమం వాయిదా వేయబడింది.

పార్టీ ప్రకటించిన కోర్కెల సాధనకు, ధరల పెరుగుదలను అరికట్టడం వగైరా కోర్కెలు నేడు జాతీయ సమస్యలుగా తయారైన దృష్ట్యా, మూడవ లోకసభలో ప్రజాతంత్ర శక్తులు మరింత పటిష్టపరంగా కావలసిన అవశ్యకత కలదనేది స్పష్టం.

పాఠకుల లేఖలు

జూనియర్ కాలేజి అవసరమున్న చదువు

మహాశయా,

చిత్తూరుజిల్లా చదువులో ప్రజలు, ప్రభుత్వము కలసి 8 లక్షల రూపాయలతో కట్టిన మోడల్ స్కూలు బిల్డింగ్ వుంది. అందులో దాదాపు 700 మంది బాలబాలికలు చదువు కుంటున్నారు. చదువు ఫిర్కా కేంద్రమైనందున చుట్టూ దాదాపు 25వంచాయతీ గ్రామాలలో వాలుగైదు హైస్కూళ్ళు, మరో నాలుగైదు అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం చదువు పట్టణం హైస్కూలును జూనియర్ కాలేజీగా చేయుటకు తగిన వనరున్నాయి. ఈ ఫిర్కాలోని ప్రజలు పెద్ద మొత్తాలలో విరాళాలివ్వటానికి కూడా ముందుకొస్తున్నారు.

కనుక ఈ జూనియర్ కాలేజి ఏర్పాటు అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం త్వరలో మంజూరు చేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
నెల్లూరు చెంగల్ రాయలు
చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు
సమితి సభ్యులు. చదువు

తిరుపూరు-భద్రాచలం ఎక్స్‌ప్రెస్ వేళలు పూర్వంలాపునరుద్ధరించాలి

మహాశయా,

తిరుపూరు-భద్రాచలం ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ సర్వీసు వేళలు ప్రయాణీకులకు గతంలో చాలాసౌకర్యంగా వుండేవి.

అంతేగాక విజయవాడను ఉదయం 3 గంటలకు బస్సు చేరుటవలనవిజయవాడనుండి వెలువడు దినపత్రికలు 4 గంటలనుండి 9½ గంటలలోగా భద్రాచలంవరకు వున్న వివిధ పత్రిక ఏజెన్సీలకు అందుతున్నందున పత్రికా పాఠకులకానికి చాలా ఆసక్తికరంగాను, సౌకర్యంగాను వుండేది.

ఫిబ్రవరినుండి, ఈ సర్వీసు వేళలు మార్పుచేసి యితరిపోయుండి బస్సులు నడుపుతున్నట్లు తెలుసుకు.

ఈ విధంగా సర్వీసు వేళలు మార్పు చేయుటవలన తిరుపూరు ఉదయం 5½ గంటలకు చేరు బస్సు రాత్రి 11 గంటలకు రావడం వలన పత్రికా పాఠకులకు మిక్కిలి అసౌకర్యంగావుంది.

ప్రస్తుత ఎన్నికల సమయంలో ఈ మార్పు జరగడం ప్రజలఆకాంక్షలకుమిక్కిలి విరుద్ధంగా వుంది

దినపత్రికలు ప్రజల చైతన్యానికి కొత్త బలను కలిగించుతాయి దేశ దేశాల వార్తలు నిత్యంతెలుసుకొనేందుకు వలలుపడుతూహాలం చెందుతుంటారు ఎక్కువమంది తమ తమ పనులకు పూర్వక్రమించకముందే పత్రికలు చూడటను ఆదురత చెందుతుంటారు అందువల్ల ఉదయమే దినపత్రికలు (అనాకారం వున్నంతమేరకు) అందేలా రవాణా సౌకర్యములు వల్లెలు, పట్టణాలకు ప్రభుత్వం, తదితర రవాణాసంస్థలు చూడవలసివుంది.

కావున తిరుపూరు భద్రాచలం ఎక్స్‌ప్రెస్ బస్సువేళలు ఇంతకు పూర్వం వున్నట్లుగా పునరుద్ధరించాలి. అందువల్ల అయా రూటులో లోనివెళ్ళేలకు, తిరుపూరు మండి ఇతర రూట్లకు వెళ్ళు బస్సుల ద్వారాను ఉదయం 6 గంటలనుండి 9½ గంటలలోగా ప్రజలకు అందుతుంటాయి. ఈసౌకర్యమును కార్పొరేషన్ వారు చూడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము అలా జరుగుతుందని ఆశించుకున్నాను.

ఇట్లు,
శంకర వీరభద్రరావు.
కార్యదర్శి, తిరుపూరు తాలూకా
కమ్యూనిస్టు సమితి.

యాప్రాల్ గ్రామసమస్యలు

మహాశయా,

హైదరాబాద్ జిల్లా మేడ్చల్ బ్లాకు యాప్రాల్ గ్రామంలో సుమారు 10 వేల జనాభా కలదు. కాని యీగ్రామంలో మరుగుదొడ్ల సౌకర్యం లేనందువల్ల ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగమైన ఇళ్ళ స్థలాల పంపిణీ, మురికివాడలను బాగుచేయడంవంటి కార్యక్రమాలు చేపట్టి గ్రామ ప్రజలు ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతున్నాను.

ఇట్లు,
డి. వీరేశలింగం, కార్యదర్శి
గ్రామ యువజన సమాఖ్య, యాప్రాల్.

మా సాగుభూమి మాకు దక్కించండి!

మహాశయా,

చీరాల తాలూకా చినగంటాం గ్రామ సర్వే నెంబరు 605 లో గత 20 సంవత్సరాలుగా మా తండ్రి ఆక్రమించుకొన్న మా భూమి 20 సెంట్లు భూమిని వర్షాధారంతో జొన్న, మిరప పైర్లు వేసి సాగుచేస్తున్నాను. దానికి కొంత అప్పుపెట్టి ప్రక్కనున్న 2½ సెంట్ల భూమికొని పట్టేని భోయించి క్రమం ఏటా సాగుచేస్తూ జీవిస్తున్నాము.

ఈ సంవత్సరం తమ్మలపెంట సుబ్బయ్య కుమారుడు పాపయ్య అనేవాడు అనిస్టింటు కరణం శ్రీ రామచంద్రరావు, శివాడు ముసలము శ్రీ సర్వారెడ్డి ఓబయ్య సహాయంతో నాపొలం, నాసోదరుల పొలం బ్రాయించుకొని, పట్టా తెప్పించుకున్నానని ఆక్రమంగా ఆ భూమిలో ప్రవేశించి మా పైరును దున్నేస్తానని బెదిరిస్తున్నాడు.

ఈ విషయం గురించి కరణంగారిని అడుగగా "వాళ్ళకు పట్టా కాగితం వచ్చింది. ఇక ఏమీ చేయలేం" అంటున్నాడు.

మేముకూడా నిరుపేదలం. పాపయ్య ధనిక రైతు.

కనుక తగు విచారణ జరిపించి మా ఆక్రమణలోని భూమిని ఎటాంటి ఆటంకం లేకుండా మాకు దక్కేలా పట్టా యిప్పించాల్సిందిగా ప్రకాశంజిల్లా సబ్‌కలెక్టరు, కలెక్టర్, యితర అధికారులను కోరుతున్నాను.

ఇట్లు,
నరాలశెట్టి పాండురంగారావు,
చినగంటాంవాడ
సోపీరాలగ్రామ కాపురస్తుడు.

ఉపాధ్యాయేతర సిబ్బందికి నూతన స్కేళ్ళు యివ్వండి!

మహాశయా,

రాష్ట్రంలో ఎయిడెడ్ కాలేజీలలో పని చేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బందికి యింతవరకు డి. ఎ కలిపిన నూతన స్కేళ్ళు వర్తింపబడలేదు ఇతర డిపార్టుమెంటులలో పనిచేస్తున్న వేలాది ఉద్యోగులకు యీ స్కేళ్ళు వర్తింప జరిగింది.

కనుక తత్సంబంధమైన అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
ఎన్. వెంకటేశ్వరరావు
కోదాడు కె. ఆర్. ఆర్. కాలేజి.

ఉద్యోగం కావాలి

మహాశయా!

నేను స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నాను. చాలా కాలం రాజకారావాసం అనుభవించాను కాబట్టి పత్రం కూడా అందుకున్నాను అందరితో బాటు పెన్షన కూడ తెచ్చుకుంటున్నాను. వాటన్న కొడుకు టి రాజడితోనే మా అబ్బాయిని ఎం ఎ. చదివించాను. 1976లో ప్రాచీనచరిత్ర పురాతన వస్తుతత్వశాస్త్రములో పోస్టు గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్నాడు. బూరోడమ్‌లో కూడా పుర్తిచేశాడు. నాటి నుండి నేటి వరకు అతనికి ఉద్యోగం కోసం ఎదిగాని పాట్లు పడుతున్నాడు.

మాది దేవాంగుల కులము. పేదకుటుంబ తరగతులలో చేరిన వాడిని నాకు యితర రకాల ఆర్థిక స్తోమత ఎమాత్రం లేదు స్వాతంత్ర్య సమరయోధుల కాలపు సంబంధించిన ప్రత్యేకత్వానికాదులు మా దీన పరిస్థితిని గమనించి మా అబ్బాయికి ఉద్యోగం లభించేటట్లు చేసి మా కష్టాలను తీర్చాలని ఆశిస్తున్నాను.

ఇట్లు
డి. సూర్యభగవానులు
పెంట్రప్రగడ
కృష్ణాజిల్లా

1977-78 కి పాలకొల్లు మున్సిపాల్టీచే రు. 30 లక్షల బడ్జెట్ కేటాయింపు

(విశాలాంధ్ర విశేష)

నర్సాపురం, ఫిబ్రవరి 8

1976-77 సంవత్సరపు సవరణ బడ్జెటు రు. 5 96 500 లు, 1977-78 సంవత్సరపు నాధారణ బడ్జెటు రు. 13 లక్షలు మిగులుతో పాలకొల్లు మున్సిపాలిటీ ప్రతి సంవత్సరం పురోగమిస్తున్నది. విపద భత్యపు క్రింద రు. 29 లక్షల 25 వేల బడ్జెటును కేటాయించింది.

మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసరు డి ఆర్ గోపాల్ వల్నాయక్ 1976 జూన్ 4 వ తేదీన పదవి స్వీకరించినప్పుడు ఈ మున్సిపాలిటీ సాధారణ నిధులు రు. 13,45,041 కాగా, ఆర్థికాభివృద్ధికి పెట్టుబడి చేపట్టినందున 1975-76 వ సంవత్సరానికి నిధులు రు. 29 33,262.11 లకు పెరిగాయి.

ఈ సంవత్సరం కాపిటేషన్ మెరుగు పర్చడానికి రు. 60వేలతో ట్రాక్టరు, రు. 74 వేలతో కైస్తవుల శ్మశానవాటికకు స్థలం కొన్నారు. స్కూలు భవన నిర్మాణానికి రు. 20 వేల అప్పు పెట్టారు. నీటిపారుదల, సిమ్మెంటు అరుదారోడు పాడ్చులు, లైట్లు అభివృద్ధికి కృషి చేయబడింది.

1977-78 సంవత్సరపు సాధారణ బడ్జెటులో ఈ దిగువ విధంగా అభివృద్ధి పథకాలకు ఇప్పు చేయబడుతుంది.

మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పథకానికి రు. 6 లక్షలు, ముదుగు పేట కాల్వల నిర్మాణానికి రు. 1 లక్ష, సిమ్మెంటు, తారు రోడ్ల నిర్మాణానికి రు. 6 20 లక్షలు, మున్సిపల్ ఆఫీసు, కౌన్సిలు హాలు నిర్మాణానికి రు. 1 లక్ష, లైట్లకు రు. 1 లక్ష, ప్రస్తుతపున్న పశువుల హాస్పిటల్లో షాపు రూములనిర్మాణానికి 7లక్షలు లారీస్టాండ్ నిర్మాణానికి రు. 3 20 లక్షలు పాడ్చులకి రు. 8 వేలు, స్త్రీవదు కాలనీ నిర్మాణానికి రు. 3 లక్షలు, వీధిలైట్లకు రు. 10 వేలు, హిందుపుర శ్మశాన స్థలం కొనుగోలుకు రు. 75 వేలు కేటాయించారు.

వర్తక వ్యాపారాలకి కేంద్రమైన పాలకొల్లుపట్టణం వైశాల్యం సుమారు 4 665 చదరపు కిలోమీటర్లు. జనాభా 40 వేలు. ఇది ఇంకా విస్తరించ కావలసిన అవశ్యకత వున్నదని. నిత్యము జనసమర్థం కాను వాహనాలతోను కిటకిటలాడే ఈ పట్టణ కాపిటేషన్‌ని మరింత మెరుగు పర్చాలని, పాలకొల్లు, నిడదవోలు రోడ్డుకి "ఒన్ వే ట్రాఫిక్" వర్తింపజేయాలని అందుకు "బైపాస్ రోడ్డు" ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఎన్నికల పొత్తుపై యం. జి రామచంద్రన్‌కు పూర్తి అధికారం

ఎ. డి. యం. కె. జనరల్ కౌన్సిల్ చే

మద్రాసు, ఫిబ్రవరి 8

కాంగ్రెసు, యితర పార్టీలతో ఎన్నికల పొత్తు సమస్యపై ఒక నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఆలిండియా అన్నా డి.ఎం కె. జనరల్ కౌన్సిల్ నేడు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జి. రామచంద్రన్‌కు యిచ్చింది.

దేశ సమగ్రత, ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు గానూ తమిళనాడులోనూ, ఇతర రాష్ట్రాలలోను కాంగ్రెసు తదితర పార్టీలతో పొత్తు పెట్టుకొనవలసిందిగ జనరల్ కౌన్సిల్ సమావేశం శ్రీ రామచంద్రన్‌ను కోరింది.

పార్టీ పోటీ చేసే నియోజకవర్గాలు, ఆ నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులను, ఎన్నికలకు సంబంధించిన యితర అంశాలపై కూడా నిర్ణయం తీసుకునే అధికారం శ్రీ రామచంద్రన్‌కు యివ్వబడింది.

ఎన్నికల పొత్తు, సీట్ల సర్దుబాట్లపై కాంగ్రెసు నాయకులతో చర్చలుజరపేందుకు పార్టీ సహాయ ప్రధాన కార్యదర్శి కె మనోహరన్ రేపు యిక్కడ నుండి ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఏవిధ నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులను గురించి పరిశీలించేందుకు పార్టీ పార్లమెంటరీ బోర్డు రేపు యిక్కడ సమావేశం కానున్నది.

నేడు జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశానికి 150 మంది సభ్యులు, 200 మంది ఆహ్వానితులు హాజరయ్యారు. ప్రజాస్వామ్యవాదియ సమగ్రత పరిరక్షణకు ఎన్నికల పొత్తు అవశ్యకతను, శ్రీమతి గాంధి నాయకత్వం కొనసాగింపు అవశ్యకతను సమావేశంలో పలువురు వక్తలు నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

సర్దుబాట్ల క్రింద తమిళనాడులో పార్టీకి న్యాయసమ్మతంగా ఎక్కువ సీట్లు వచ్చేలా చూడాలని, అయితే శ్రీ రామచంద్రన్ నిర్ణయానికి కట్టుబడి వుండగలమని వక్తలు పేర్కొన్నారు.

ప్రస్తుత ఎన్నికలలో పార్టీ జాతీయ దృక్పథాన్ని కలిగి వుండాలని, ప్రగతిశీల శక్తులు, అభివృద్ధి నిరోధక జనతాపార్టీ, దాని సహచరుల మధ్య జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలు అని శ్రీ రామచంద్రన్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. సీట్ల సర్దుబాటులో ఇచ్చిపుచ్చుకునే ధోరణి వుండాలని ఆయనన్నారు.

శ్రీ రుసిన్‌జువ్వాలాకు నూతన అధికారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత రెవిన్యూ సర్వీసు (ఆదాయం పన్ను అధికారి) శ్రీ డి. పి. రుసిన్‌జువ్వాలా రెవిన్యూ ఇంటెలిజెన్సు డైరెక్టరేట్ (ఢిల్లీ కాయింట్ డైరెక్టర్‌గా నియమింప బడ్డారు.

ఈ ఉత్తర్వు నేటి నుండి అమల్లోకి వస్తుంది.

ఫిబ్రవరి 14 నుండి సోవియట్ బృందం భారత్ పర్యటన

బొంబాయి, ఫిబ్రవరి 8

ప్రధానమైన మేనేజ్‌మెంట్ విద్యా సంస్థలు, పరిశోధన సంస్థలను పరిశీలించేందు గాను ఇద్దరు సభ్యులతో యల్ యానియన్ ప్రతినిధివర్గం ఫిబ్రవరి 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు భారతదేశంలో పర్యటిస్తుందని ఆలిండియా మేనేజ్‌మెంటు అసోసియేషన్ (ఎ ఐ ఎం. ఎ) నేడిక్కడ ప్రకటించింది.

జాతీయ, సాంకేతిక విజ్ఞాన సమాచార డైరెక్టరేట్ ప్రధాన అధికారి డాక్టర్ ఎన్. లి అరుణిమనోవ్ పర్యటనకు నాయకత్వం వహిస్తారు. డైరెక్టర్ డా. వి అబ్రమ్సిన్‌రీలు ఈ ప్రతినిధివర్గంలో వుంటారు ఫిబ్రవరి 14 న కలకత్తాలో జరిగే యువ మేనేజర్ల తృతీయ జాతీయ సోటీలను ప్రతినిధి బృందం అధికారులు అలాగే కలకత్తా మేనేజ్‌మెంటు 19 20 తేదీలలో నేషనల్ మేనేజ్‌మెంటు సదస్సులో ఎదాన ఉపన్యాసకులుగా పాల్గొంటారు

ఈనెల 18 న ఎ ఐ ఎం ఎ మేనేజ్‌మెంటు సమావేశంలో డ్రైవక్ష ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై ప్రతినిధులతో చర్చలు జరుగుతాయి. చర్చల్లో మేనేజ్‌మెంటు అభివృద్ధి కార్యక్రమాలు మెనేజ్‌మెంటు

"జడ్జిగారి కోడలు" లో జయప్రద, మాధవ

హైదరాబాద్‌లో "నాటీ పెయిర్"

భారతీయ చలన చిత్ర రంగ చరిత్రలో తొలివారిగా పిల్లల చిత్రాన్ని అంగ్లభాషలో నిర్మిస్తున్న ఘనత హైదరాబాదు వాస్తవ్యులదే దక్కింది. సుచిత్ర ఎంటర్ ప్రైజెస్ బ్యానర్‌లో "ది నాటీ పెయిర్" చిత్రాన్ని నిర్మాత శ్రీరామ్‌కుమార్ రాజు నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. వారి సోదరులు ప్రొఫెసర్ శ్రీ కృష్ణంరాజు కథ, మాటలు పాటలు; దర్శకత్వం బాధ్యతకు నిర్వహిస్తున్నారు.

జనవరి పదిహేడున ప్రసాద్ స్టూడియోస్‌లో ఉషా ఉతూప్ డైటెడ్ సాంగ్

రికార్డింగుతో ప్రారంభమైన "ది నాటీ పెయిర్" చిత్ర నిర్మాణ కార్యక్రమానికి తెలుగు ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధ్యక్షులు నిర్మాత శ్రీ డి. వి. యస్. రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్మాత, దర్శక సాంకేతిక నిపుణులను చేనోళ్ళ కొనియాడారు. ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తున్న శ్రీ శ్యాం విద్యావంతుడే కాక చక్కని చిక్కనైన పాశ్చాత్య సంగీత బాణీలను కూర్చడంలో నేర్పరి. శ్రీ శ్యాం యింత వరకు రెండు మళయాళ చిత్రాలకు సంగీతాన్ని అందించి అందరి మన్ననలు పొంది వున్నాడు. ఈ నాటి కార్యక్రమంలో డైటెడ్ సాంగ్, ఒక విశ్వగాడి పాటను పాశ్చాత్య రీతులకు తీసిపోకుండా చక్కని బాణీలతో రికార్డు చేసి సెహభాష్ అనిపించుకున్నాడు.

ఎనిమిదివేల అడుగులకు మించకుండా విదేశీ వ్యాపారానికి సరిపడేటట్లు చిత్రీకరింపబడుతున్న ఈ చిత్రంలో మొత్తం నాలుగు పాటలు ఐదు నర్సరీ రైమ్స్ వుంటాయి.

ఫిబ్రవరి ఆఖరువారం నుంచి హైదరాబాద్ సహజ సౌందర్య ఛాయాచిత్రాలతో నిర్మింపబోతున్న ఈ చిత్రానికి "ది నాటీ పెయిరు గా బేబీ సుచిత్ర, మాస్టర్ శరాంక్, కొత్త వాళ్ళయినా ఎంతో తర్ఫీదుతో నటిస్తున్నారు.

సరసమా ! విరసమా !

ఫూలవుతారు జాగ్రత్త !

సర్వం సౌందర్యాల స్నేహం చిత్ర విచిత్రం. వారు మాట్లాడుకుంటే పోట్లాడుకున్నట్లుంటుంది. పోట్లాడుకుంటే మాట్లాడుకున్నట్లుంటుంది అది సరసమా, విరసమో మూడవ వ్యక్తికి తెలియదు. శాశ్వతమైన వారి మాటలలో ఎవరైనా చొక్కం కలుగ చేసుకొంటే వాళ్ళు ఫూల్స్ కావల్సిందే !

సరసవిరసాలతో సాగి పోయి సామరస్యంగా తక్కువే "సావాస గాళ్ళు"గా విజయ అండ్ సురేష్ కంబైన్స్ ఎలాకం క్రింద నిర్మాత శ్రీ డి. రామానాయుడు వర్ణ చిత్రంగా నిర్మిస్తున్న 'సావాసగాళ్ళు' చిత్రంలో సత్యనారాయణ, గుమ్మడి, మోహన్ బాబు, రమాప్రభ, కె. వి. మహదేవన్, రాజి కొండలరావు, శరత్‌బాబు, భూలోక్ నాథ్, ముక్కామల, బాలకృష్ణ, కె. కె. శర్మ ముఖ్యపాత్రధారులు.

కథ. యస్. లక్ష్మీదేవి, మాటలు: పిన్నిశెట్టి, పాటలు: దాశరథి. కొసరాజు కళ. సామనాథ్ కూర్పు. యస్. వి. యస్. వీరన్న, పోటోగ్రఫీ: మెల్లయ్యోని, సంగీతం: జి. కె. వెంకటేష్, సహకార దర్శకుడు: ఎం. సుబ్బయ్య స్క్రీన్‌ప్లే - దర్శకత్వం: పి. చంద్రశేఖర్ రెడ్డి నిర్మాతలు: కె. శివనివాసరావు, కె. వి. సూర్యనారాయణరావు, సమర్పణ: నల్లంరెడ్డి ప్రసాద్.

ఈ చిత్రంలోని మొత్తం ఆరు పాటల్లోని మూడింటిని రికార్డు చేసి చిత్రీకరించారు మరో మూడు పాటల్ని రికార్డుచేసి వచ్చే [illegible] చిత్రీకరణ జరుపుతారు.

దో జు వా రి

ఫిబ్రవరి 12 విడుదల

హాస్యం, మ్యూజిక్ నాట్యాలు ప్రధానాకర్షణగా, హోలీపుర్ చిత్ర స్థాయికి తగ్గట్టుగా సమమైన స్టంట్స్‌తో జి. వి. ఎస్. పిక్చర్స్ (మద్రాసు) జంబూనాథ్ కథ, దర్శకత్వం సమర్పణలో నిర్మించిన యీ హిందీ చిత్రాన్ని ఆంధ్రదేశపు ముఖ్య కేంద్రాలలో రాధికా థియేటర్స్ ఈ నెల 12 న విడుదల చేస్తున్నారు. సంగీతం రాధిక కత్తా.

సినిమా

మోహినీ విజయము ఫిబ్రవరి 16 విడుదల

వాణిశ్రీ మోహినిగా, కన్నడ నటసార్వభౌముడు రాజకుమార్ భస్మాసురుడుగా ఉదయకుమార్ శివుడుగా నటిస్తున్న ఈ చిత్రంలో రాజశ్రీ, బాలకృష్ణ ఇందిర, దూప్సి, లీలావతి సున్నగుడాడు నటించారు. రచన: రాజశ్రీ, సంగీతం: టి. చలపతిరావు. డాంట్ దర్శకుడు, దాయా గాహకుడు ఎస్. ఎస్. వర్మ. నిర్మాత: తిరుమలశెట్టి జగ్గారావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పి. ఎల్. రెడ్డి జయరామారావు.

ఈ చిత్రం కృష్ణా, గుంటూరు జిల్లాలో శ్రీ దేవీ పిలింస్ (విజయవాడ) తూర్పు గోదావరిజిల్లా వెంకట రమణా పిక్చర్స్, (కాకినాడ) సోమనాథ కమ్యూనియల్ కార్పొరేషన్, విశాఖ - శ్రీకాకుళంజిల్లాలు కర్ణ ఎంటర్ ప్రైజెస్, (తూర్పు ఎస్. ఎం. ఫిలిమ్స్, ఎడ్మేష్ పిక్చర్స్ సీడెడ్ ద్వారా విడుదల

'మోహిని విజయం' లో రాజశ్రీ

"నవ్వుతూ బ్రతకాలి" లో కాంచన, రంగనాథ్

'నవ్వుతూ బ్రతకాలి' చిత్ర సమీక్ష

బ్రతుకు ఒక ప్రవాహం లాంటిది. అందులో ఎన్నో ఒడుదుడుకులు, సుడులు వున్నాయి. వీటిని అధిగమిస్తూ మనిషి ముందుకు సాగుతున్నాడు. ఈ సాధనలో అతను ఎన్నో యిడుములు నెదుర్కొంటూ అలసిపోతున్నాడు అనిపిస్తుంది. కష్టాలలో నలగ కూడదు ఈ జీవనసమరం. సంఘర్షణ నిత్యం వుండేవే. వాటినుంచి మనిషి విముక్తుడై ప్రశాంతంగా జీవించ గలగాలంటే - నవ్వుతూ బ్రతకాలి. అన్నదే బ్రతుకులోని అర్థం పరమార్థం తెలియాస్తాయి. ఈ ప్రాతిపదికమీద ఆంధ్రదేశంలో నిజంగా జరిగిన ఒక కథనుఆధారం చేసుకొని నరేంద్ర ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న "నవ్వుతూ బ్రతకాలి" చిత్రం ఇంత వరకూ పదిరీళ్లు పూర్తయింది -

ప్రముఖ దర్శకుడు శ్రీ పి. చంద్రశేఖర రెడ్డి దర్శకత్వంలో నవరసభరితంగారూపొందుతున్న యీ చిత్రంలో రంగనాథ్. కాంచన వం దిమోహన్, సత్యప్రియ, అంజలీదేవి, గుమ్మడి, రమాప్రభ, కె. వి. మహదేవన్, రావి కొండలరావు, శరత్‌బాబు, భూలోక్ నాథ్, ముక్కామల, బాలకృష్ణ, కె. కె. శర్మ ముఖ్యపాత్రధారులు -

కథ. యస్. లక్ష్మీదేవి, మాటలు: పిన్నిశెట్టి, పాటలు: దాశరథి. కొసరాజు కళ. సామనాథ్ కూర్పు. యస్. వి. యస్. వీరన్న, ఫోటోగ్రఫీ: మెల్లయ్యోని, సంగీతం: జి. కె. వెంకటేష్, సహకార దర్శకుడు: ఎం. సుబ్బయ్య స్క్రీన్‌ప్లే - దర్శకత్వం: పి. చంద్రశేఖర్ రెడ్డి నిర్మాతలు: కె. శివనివాసరావు, కె. వి. సూర్యనారాయణరావు, సమర్పణ: నల్లంరెడ్డి ప్రసాద్.

ఈ చిత్రంలోని మొత్తం ఆరు పాటల్లోని మూడింటిని రికార్డు చేసి చిత్రీకరించారు మరో మూడు పాటల్ని రికార్డుచేసి వచ్చే [illegible] చిత్రీకరణ జరుపుతారు.

ఇమాన్

బ్రిడ్జిబ్బగా వున్న తల్లికోసం పందులు అపహరించినందుకు జైలుకు వెళ్ళి తిరిగి వచ్చిన మాధవ్ దయార్ద్రహృదయుడైన న్యాయమూర్తి చేసిన సహాయంతో ఒక కిరాణా దుకాణం పెట్టుకొన్నాడు. చిరకలు అమ్ముతునే ఇమ్లీని ప్రేమించి, అమె దొంగబుద్ధినెలాగైనా మానిపించాలని ఆశించాడు. నాదూరాం, సంక్రాం (అన్వర్ హుసేన్, సత్యేంద్రకవ్వ, అ నుంచి తీవ్రమైన పోటీ ఎదుర్కొన్నాడు. వారిచిన అవ్వలు చెల్లించి అనార్ వెర్సెలన్ పోరీ సులు అరెస్టుచేస్తే, ఇమ్లీ రప్పించి తీసుకు పోయి దాచింది

మాధవ్ తమ్ముడు లక్ష్మణ్‌వద్దాడు. ఉజ్జాయిస్తున్నగుండెలను దావగొట్టాడు. ఇంధు మిత్రులను వెళ్ళగొట్టాడు. సడుకు కత్తి చేశాడు. అక్కలు సంపాదించాడు. కత్తిసడుకు కొన్నవారికి జబ్బుచేస్తే మాధవ్ వారందరికి మందులిప్పించాడు. ఆ డబ్బంతా ఎత్తుకు పోయాడు లక్ష్మణ్ యిది తెలిసి మాధవ్‌ను దండించడానికి బయలుదేరాడు : కోర్టులో ఏం చెప్పాడు. చివరి కేమయింది ?

అదే సంజీవకుమార్ మాధవ్ గాను, లక్ష్మణ్‌గాను ద్విపాత్రాభినయం చేసిన గుడదర్ ఫిలింస్ కంబైన్‌వారి ఈస్టుమన్‌కలర్ హిందీచిత్రం పతాక సన్నివేశంలో చూడాలి.

ఇమ్లిగా లీనాచందవర్కర్‌తోపాటు కెస్టో ముఖర్జీ, మురాద్, క్రిష్టకౌంత్, అరుణ, జానీవాకర్, థూషణ్ తివారీలుకూడా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు పద్మనాభ. నిర్మాత అత్మారాం. సంగీతం అర్. డి. బర్మన్ నిర్వహించారు. పిక్చర్ పిక్చర్స్ వారు విడుదల చేశారు.

'దో జు వా రి' లో షబ్నం

మంగళగిరిలో 600 మంది చేనేత కార్మికుల ప్రదర్శన

మంగళగిరి, ఫిబ్రవరి 9

మజూరీలు తగ్గించినందుకు నిరసనగా సమ్మెచేస్తున్న చేనేత కార్మికులకు సానుభూతిగాను, మజూరీలు తగ్గించిన మాస్టర్ వీవర్స్ వర్గాను నిరసిస్తూ నూలు రంగుల ధరలు తగ్గించాలని చేనేత బట్ట విడుదలకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలికోరుతూ 600 మంది చేనేత కార్మికులు నిన్న సాయంత్రం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన ప్రదర్శన జరిపారు

ప్రదర్శనకు పట్టణ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం కార్యవర్గ సభ్యులు శ్రీ కాటా బత్తుల కోటేశ్వరరావు తాలూకా యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బి. కోటిరెడ్డి, శ్రీ యమ్. నాగేశ్వరరావులు నాయకత్వం వహించారు

బహిరంగసభ

ప్రదర్శన అనంతరం మూడు వేల మందితో జరిగిన బహిరంగసభకు శ్రీ చిమ్మన నాగభూషణం అధ్యక్షతవహించారు. పట్టణ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యమ్. స్కరరావు సభ ఉద్దేశ్యాన్ని వివరించి నాయకుల్ని వేదికపైకి ఆహ్వానించారు.

శ్రీ శ్రీకృష్ణ డిమాండ్

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శాసనసభ్య ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ నూలు ధరలు పెంచి చేనేత పరిశ్రమను సంక్షోభానికి గురిచేస్తున్న నూలు మిల్లులను తక్షణమే జాతీయం చెయ్యాలి. అక్షలాది చేనేత కార్మికులకు వృత్తి రక్షణ కల్పించాలి. నూలు మిల్లుల యజమానుల దోపిడీ అరికట్టటానికి జాతీయ కరణ ఒక్కటే మార్గం అన్నారు.

మన రాష్ట్రంలో 33 నూలు మిల్లులు వున్నవి. వీటిలో రెండుమిల్లులు తప్పమిగతా 31 మిల్లులు నూలు మాత్రమే తయారు చేస్తవి. ఈ నూలు మిల్లులకు కరెంటు, నీరు చౌకగా సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ మిల్లులలో ఉత్పత్తి అయ్యే నూలునైనా సక్రమ ధరలకు చేనేత కార్మికులకు అందించటంలేదు. మిల్లుల జాతీయ కరణ బాధ్యతకేంద్రప్రభుత్వానిది అనిరాష్ట్ర ప్రభుత్వం తప్పుకుంటున్నది

ఇంతకు ముందు రాష్ట్రంలో వున్న ఆంధ్ర, తెలంగాణా కేంద్ర సహకార సంఘాలలో అనేక మోసాలు అక్రమాలు జరిగినట్టు అసెంబ్లీ హౌసుకమిటీ దర్యాప్తులో తేలిందని చెప్పారు.

పవర్ మగ్గాలమీద తయారైన బట్టను చేనేత బట్టగా ముద్రవేసి అక్షల కొలది రూపాయలు రిబేటు కాజేసినట్లు రుజువైంది.

ఆంధ్ర కేంద్రసంఘానికి సంబంధించిన బాధ్యుడు సొసైటీకి కేటాయించిన ఆరు బిట్కా మద్రాసులోని ప్రైవేటు వ్యాపారస్థులకు అమ్మి అక్షల కొలది రూపాయలు కాజేసి ఆ ఆర్డు సిల్కు పారమిక సొసైటీలకు సరఫరాచేసినట్లు తప్పుడు లెక్కలు వ్రాశారు

విదేశాలకు ఎగుమతిచేసే రెడీమేడ్‌దుస్తుల ఎగుమతి వ్యాపారం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టినారు.

హౌస్ కమిటీ రిపోర్టులో అనేక నిర్మాణాత్మక సూచనలు చేసింది.

చేనేత పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభం నివారణకు రాష్ట్ర చేనేత సంఘం తగు చేనేత శాఖామంత్రిని కలుసుకొని మెమొరాండం యివ్వాలి. అందులో చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనేక సూచనలు చేశామని చెప్పారు.

తుపాను నష్టానికి గురైన చేనేత కార్మికులకు సహాయం చెయ్యటంలో యిప్పటికే చాలా ఆలస్యం జరిగింది. ఇందుకు కేటాయించిన 50 లక్షల రూపాయలు సక్రమంగా చేనేత కార్మికులకు అందించే యత్నాలు చేయాలి.

మిల్లుల ద్వారా తయారు చేయబడుతున్న స్టాండర్డ్ క్లాత్ (చౌకరకం కంట్రోలు వస్త్రం) తదరపు మీటరుకు రెండు రూపాయలు సబ్సిడీ యిచ్చి చేనేతలా తయారు చేయించాలి ఈ విధంగా 1 లక్ష మగ్గాలకు పని చూపించవచ్చు. చేనేత కార్మికులకు గృహవసతి కల్పించాలి అధునిక డిజైన్లు చేనేతలో ప్రవేశపెట్టాలని కోరుతూ మెమొరాండం యివ్వటం జరిగింది. మెమొరాండం యిచ్చినంత మాత్రాన్నే సమస్యలు పరిష్కారం కావు ఈ సమస్యల పరిష్కారానికి చేనేత ప్రజలు ఆందోళన జరపాలి.

లోగడ యిక్కడ దేవస్థానం సంబంధించిన భూస్థలంలో పేదలు యిండ్లు వేసుకుంటే ఆ స్థలం లే అవుటు చేసి పేదలకే ఆ స్థలం యిస్తామని వాగ్దానంచేసి యిప్పుడు ఆ స్థలం వేలం వెయ్యటానికి ప్రయత్నించుకున్నాడు. చెట్టుపుట్టలేని భూ స్థలంలో పేదలు యిండ్లు వేసుకుంటే అది పారెను స్థలమని పేదలపై కేసులుపెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. అందువల్ల ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఆందోళన సాగించాలి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. స్టాలిన్‌బాబు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్నదన్నాడు.

దేశంలో దరలు పెరగలేదు దరలు పెరిగినవని కమ్యూనిస్టు పార్టీ దుష్ప్రచారం చేస్తున్నదని సంజయ్ గాంధీ కమ్యూనిస్టు పార్టీ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు దరలు పెరిగినవో, తగ్గినవో ప్రజల జీవితాలకు రుజువువుతున్నాయి. అందువల్ల ప్రజలు కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం బలపర్చవలసిందిగా కోరుతున్నాను అన్నారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో రైతులు, సామాన్య ప్రజలు, వ్యవసాయ కార్మికులు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. చేనేత కార్మికుల ఆర్థిక స్థితి బాగుపడాలన్నా, వారి నిరుద్యోగం తొలగాలన్నా రైతులు, వ్యవసాయ కార్మికుల ఆర్థిక స్థితి కూడా బాగుపడాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన నాగభూషణం మాట్లాడుతూ చేనేత కార్మికులు మజూరీల తగ్గింపుకు వ్యతిరేకంగా పోరాడాలి అలాగే మొత్తం చేనేత పరిశ్రమను సంక్షోభానికి గురిచేస్తూ రోజు రోజుకు నూలు ధరలు పెంచి దోపిడి చేస్తున్న మిల్లు యజమానుల రంగుల గుత్త కంపెనీల యజమానుల, దోపిడీకి వ్యతిరేకంగా ద్విముఖ పోరాటం జరపవలసిన అవసరాన్ని గురించి వివరించారు.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యం. నాగేశ్వరరావు యువజన సమాఖ్య కార్యక్రమం గురించి వివరించారు. తగ్గించిన మజూరీలు వెంటనే పెంచాలని సభ డిమాండు చేసింది.

సభానంతరం సినీ కళాకారుడు శ్రీ చందు మిమిక్రి, చిరంజీవి జి. యస్. నారాయణ (10 సంవత్సరాలు) చే కట్టబ్రహ్మన్న ఏకపాత్రాభినయం, మంగళగిరి ప్రజానాట్య మండలివారిచే నటనాలయం నాటకం ప్రదర్శింపబడినవి.

భారతీయ పుస్తకాల ఎగుమతికి అవకాశాలు

శ్రీ వి. సి. శుక్లా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

మరింత మెరుగ్గా వుండే భారతీయ పుస్తకాలను ఎగుమతి చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న జరిగిన ఒక ఉత్సవంలో పేర్కొన్నారు.

అలాంటి పుస్తకాల ఎగుమతికి మంచి అవకాశాలు వున్నాయని ఆయన చెప్పారు.

విద్యా మంత్రిత్వశాఖ సహకారంతో ఆ విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఉత్సవంలో ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి అర్థమాల్‌సిమాని రచించిన మౌలానా అజ్జాద్ కలాం జీవిత చరిత్రను విడుదల చేశారు.

సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ప్రచురణ విభాగం ప్రచురించిన పుస్తకాలలో యిది 6000 వ పుస్తకం. భారత నిర్మాతల భారతీయ మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రను అది ప్రచురిస్తోంది.

అనేక విధాల మన జాతీయ జీవనాన్ని సుసంపన్నం చేసిన మౌలానా సేవలను శ్రీ జెట్టి ప్రశంసిస్తూ ఆయనకు జోహార్లర్పించారు 33 సంవత్సరాలలో సమాచార ప్రచురణ విభాగం చేసిన కృషిని కూడా ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా ప్రచురణ విభాగం ప్రచురించిన పుస్తకాల ప్రదర్శనను కూడా ఆయన ప్రారంభించారు

శ్రీ శుక్లా మాట్లాడుతూ, అక్షరాస్యత అభివృద్ధికి అనుగుణంగాను, పుస్తకాల అమ్మకాలు పెరుగుదలకు అనుగుణంగా దేశంలో "పుస్తక" ఉద్యమాన్ని ప్రారంభించే విషయం పరిశీలనలో వుందని అన్నారు.

కాంగ్రెస్ ఫర్ డెమొక్రసి కర్నాటక శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

కాంగ్రెస్ ఫర్ డెమొక్రసి కర్నాటకశాఖ కన్వీనర్‌గా కర్నాటక మాజీ మంత్రి ఎస్. రాచయ్యను నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యస్. బహుగుణ నిన్న యిక్కడ ప్రకటించారు

ఒరిస్సా మాజీమంత్రి రాజీనామా

ఒరిస్సా మాజీ మంత్రి, పి. సి. సి సభ్యులు శ్రీనందాను కుమార్‌దాస్ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీలో చేరారు.

కాంగ్రెస్‌లో ముగ్గురు బీహార్ లెజిస్లేటర్ల చేరిక

బీహార్ శాసన సభలో యిద్దరు, శాసన మండలిలో ఒకరు. ప్రతిపక్ష సభ్యులు నిన్న కాంగ్రెస్‌లోచేరి ప్రధాని శ్రీమతి గాంధీచాయ కత్వంలో విశ్వాసాన్ని ప్రకటించారని కాంగ్రెస్ లెజిస్లేటర్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీన్ అలం చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ జి. యి సింగ్ (బి. ఎస్. డి) రామ్‌జతన్‌విశ్వాస్ (సోషలిస్టు) శాసనమండలి సభ్యులు శ్రీ దాన్‌బిహారీ మహతోలు కాంగ్రెస్‌లో చేరారు.

సీతారామ్‌కేసరి వ్యాఖ్య

1974 లో జయప్రకాష్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమానికి జగ్‌జీవన్‌రామ్ పరోక్షంగా మద్దతునిచ్చారని అందువల్ల జగ్‌జీవన్ రాజీనామాపట్ల తాను ఆశ్చర్యపడ లేదని బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సీతారామ్‌కేసరి నిన్న న్యూఢిల్లీలో ఒక ప్రకటన చేశారు.

తాను రాజీనామా చేసినందువల్లనే ప్రస్తుత కాంగ్రెస్ సభ్యులకు తిరిగి పార్టీ టికెట్లు లభించే అవకాశాలు మెరుగుపడ్డాయన్న శ్రీ జగ్‌జీవన్ చేసిన వ్యాఖ్యను శ్రీ కేసరి తిరస్కరించారు.

పార్టీ అభ్యర్థుల ఎన్నిక, పార్టీ విధానాలు, నాయకత్వంపై అభ్యర్థుల విశ్వాసం ప్రాతిపదికగా జరుగుతుందని ఆయన చెప్పారు

నిజామాబాద్ జిల్లాలో సక్రమంగా నడవని ఆర్. టి. సి. బస్సులు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9

నిజామాబాద్ జిల్లా ఆర్. టి. సి మేనేజర్ ప్రయివేట్ బస్సు ఆపరేటర్ల వత్తిడికి లొంగి జాతీయం చేయబడిన మార్గాలలో ఆర్. టి. సి బస్సులను సక్రమంగా నడిపించడంలేదని ఆరోపణలు వచ్చాయి

నిజామాబాదునుండి దిచ్‌కుండ వయా మాడెల్లి చెరువు, దీమ్‌గల్ వయా చాటపల్లి జాకుపాకల్ వయా కమ్మరపల్లి మార్గాలను కాన్సెషన్ స్వాధీనం చేసుకున్నప్పటికి ఆర్. టి. సి. బస్సులను నడపడంలేదు.

ఈ విషయాలపై ఆ అధికారికి పలుమారు పలు వర్యాయాలు మెమొరాండాలను సమర్పించింది నిన్నటికి ప్రమోజనం సమకూరలేదని జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు

జిల్లాలో ని ఆర్. టి. సి. బస్సులు 3, 4 గంటలు ఆలస్యంగా నడుపబడంవల్ల ఒక పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు.

సభలు-సమావేశాలు

లోక్‌సభ ఎన్నికలలో అమ్మం నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నందున, ప్రచార నిర్వహణకు ఇల్లెందు తాలూకాలో సన్నాహక సంఘాన్ని ఏర్పాటుచేయటానికి ఈనెల 11 వ తేదీ ఉదయం 11 గంటలకు ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతి పరుల సమావేశం జరుగుతుంది.

అణు ప్రయోగ నిర్వహణ విధానం తెలుసుకోడానికి పాక్ యత్నం

అమెరికా సెనెటర్ వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 9

అణు ప్రయోగ నిర్వహణకు సంబంధించిన జాతీయ సమాచారాన్ని ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ ఇంజనీరింగ్ విద్యార్థి నుంచి రాబట్టడానికి ఇక్కడి పాక్ దౌత్య కార్యాలయ అధికారులు ప్రయత్నించారని సెనెటర్ విలియం ప్రాక్స్‌మైర్ వెల్లడించారు.

ఈ సంఘటన అణ్వస్త్ర వ్యాప్తి ప్రమాదాన్ని సూచిస్తున్నదని ఆయన హెచ్చరించారు.

అణు ప్రయోగ నిర్వహణ శక్తిని సంపాయించడానికి విదేశాలు ఎంత తహతహ లాడుతున్నవో దీనిని ఈ ఘటన ఇట్టి తెలియస్తున్నదని ఆయన అన్నారు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ అధికారులు గత సంవత్సరం అమెరికా ఇంజనీరింగ్ విద్యార్థి జాన్ ఫిలిప్స్‌ను ఆ విషయమై సహాయం అడిగారని ఆ విద్యార్థి వారి కోసం సమూలా అణ్వస్త్రం తయారీ పద్ధతిని అందజేసినట్లు ఎత్తికలు ప్రకటించాయని ఆ సెనెటర్ అన్నారు.

తాము ఆ విద్యార్థిని కలుసుకున్న మాట నిజమే అని, అయితే అణ్వస్త్ర తయారీకి సంబంధించిన పరిశోధనా పత్రం తమ కివ్వడానికి నిరాకరించాడని పాక్ దౌత్య కార్యాలయ ప్రతినిధి వెల్లడించాడు.

పుదుచ్చేరి, ఫిబ్రవరి 9

వచ్చే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పుదుచ్చేరిలో మరో 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ పుదుచ్చేరి ఎన్నికలశాఖ ఎన్నికల కమిషన్‌కు లేఖ వ్రాసింది.

మహారాజశ్రీ గన్నవరం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఓ. యస్. 8/77

వాదులు. (1) పుంటా మల్లేశ్వరరావు, (2) చెన్నకేశవులు జనార్దనరావు

ప్రతివాదులు : (1) పిల్లి అంతిరాజు, 2, పిల్లి నాంచారయ్య, (3) చిన్నం వెంకయ్య, (4) పిల్లి రాపులు.

పై నందరులో లంకపల్లి గ్రామములో యస్. నెం 33 టు 38, 43 టు 45 మరియు 48 గల లంకభూముల తాలూకు రైతుల తరపున ఈ హాదు లిద్దరు దావా దాఖలు చేయుటకుగాను వివ్వరికిన అక్షేపణలున్నచో 28-2-77 ఉదయము 11 గంటలకు కోర్టులో హాజరు అయి తెలియచేసుకొనవలసినది, లేనిచో వారోక్షమున తీర్మానించబడును.

యస్. టి. జి. బాప్యాకారులు,
వాదుల తరపున అడ్వకేటు.

మహారాజశ్రీ గన్నవరం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఓ. యస్. 7/77.

వాదులు: [1] మోటూరు సుబ్బయ్య, [2] గుండ్రపు రాఘవులు, [3] అంకబుడగయ్య [4] పేటేటి నాగయ్య.

మరియు

ప్రతివాదులు : [1] పిల్లి అంతిరాజు, [2] చిన్నం వెంకయ్య, [3] పిల్లి నాంచారయ్య.

పై నెంబరులో లంకపల్లి గ్రామములో షెడ్యూలు, వెనుకబడిన తరగతులకు చెందిన 220 మందికి పైగా గల సంఘము తరపున ఈ వాదులు లంకపల్లి గ్రామములోని యిరువురు ఎస్టేటు వారి లంక భూములగురించి దావా దాఖలు చేయుటకు ఎవరికైన అక్షేపణలు వున్న యెడల 28-2-77 న ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరు అయి అక్షేపణలు తెలియ చర్చవలెను. లేని యెడల మీ వారోక్షమున తీర్మానించబడును.

యస్. టి. జి. బాప్యాకారులు
వాదుల తరపున అడ్వకేటు

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకుగాను, ఈ దిగువసంతకము చేసినవారిచే ది. 21-2-77 వ తేదీ పాయంత్రము 3 గంటలకు గుణదల గ్రామసంచాయతీ కార్యనిర్వహణాధికారిచేగాని వారిచే అధికారము పొందినవారిచేగాని పిల్లి పెండర్లు తీసుకొనబడును అదేరోజు హాజరు అయిన పెండర్ల దార్ల సమక్షమున 3-30 గంటలకు వచ్చిన పెండర్ల తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొన వచ్చును.

	డిపాజిట్	
1) రోడ్డ పనులు 6 పనులు	120000/-	6000/-
(2) ఆఫీసుచుట్టూ గోడ మరియు ఆఫీసుపై భవనము పేర్లు	25000/-	1250/-
(3) ఈ ఆఫీసుకు కావలసిన C. I. Pipe సప్లయిచేయుట		200/-

(సం.) వి. వెంకటేశ్వర్లు,
కార్యనిర్వహణాధికారి,
గుణదల.

సోషలిస్టు సమాజ నిర్మాణానికి కృతనిశ్చయం

మొజాంబిక్ విముక్తి సంఘటన మహాసభ ఉద్ఘాటన

మాపుటో, ఫిబ్రవరి 9

సోషలిస్టు సమాజ నిర్మాణానికి మొజాంబిక్ విముక్తి సంఘటన (ఫ్రెలిమో) మూడవ మహాసభ కృతనిశ్చయం ప్రకటించింది.

మూడవ మహాసభ నిన్న ఇక్కడ ముగిసింది అధ్యక్షులు సెంద్ర కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. సమోరా మాకెల్ తిరిగి పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

జాత్యహంకార రాజ్యాలచే చుట్టుముట్టబడివున్న మొజాంబిక్ తన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకుని సోషలిజాన్ని నిర్మిస్తుందని ముగింపు సమావేశంలో అధ్యక్షులు మాకెల్ స్పష్టీకరించారు.

జాతీయ విముక్తి పోరాటానికి నాయకత్వం వహించిన ఫ్రెలిమో 1962లో ఏర్పాటైంది.

మార్క్సిజమ్ - లెనినిజమ్ అవలంబించడం తప్ప దేనికి మరో ప్రత్యామ్నాయ మేదీలేదని మొజాంబిక్ విప్లవం ప్రజా విప్లవంగా కొనసాగాలంటే ఇది అత్యవసరమని అధ్యక్షులు మ్యాకెల్ అన్నారు.

స్వాతం

అత్యవసర పరిస్థితి ఎత్తివేయాలి: 150 మంది ప్రముఖుల డిమాండ్

కలకత్తా, ఫిబ్రవరి 8

అత్యవసర పరిస్థితి ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో నేడు యిక్కడ వలు జీవనరంగాలకు చెందిన ప్రముఖులు, మేధావులు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఎన్నికలు స్వేచ్ఛగానూ, న్యాయ సమ్మతంగానూ జరిగేటట్లు చూడాలని వారు కోరారు.

రచయితలు, కళాకారులు, యూనివర్సిటీలకు చెందిన మేధావులు, యితర విద్యా సంస్థలకు చెందినవారు150 మందికిపైగా ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

వీరిలో చిత్రదర్శకులు శ్రీ సత్యజిత్ రాయ్, శ్రీ మృణాల్ సేన్, డాక్టర్ నిహార్ ముస్షీ, శ్రీ సమర్ సేన్, శ్రీ విర్మల్యా ఆచార్య,లు వున్నారు.

ఈ నెల 13 న విజయవాడ పార్లమెంటరీనియోజకవర్గంలో సైకిల్ ర్యాలీలు

విజయవాడ ఫిబ్రవరి 8

విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో దేశప్రజలకు అంకితమైన దేశభక్తి యుత పార్టీగా, కష్టజీవుల ప్రయోజనాల కొరకు పోరాడే కార్మిక వర్గ పార్టీగా, విస్తృత ప్రజాతంత్ర శక్తులను ఐక్యపరచేందుకు, నిరంతరం కృషిసల్పే వామపక్ష పార్టీగా పోటీ చేస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని బలపర్చాలని కృష్ణాజిల్లా విద్యార్థి యువజన సమాఖ్యలు నిర్ణయించాయి.

కమ్యూనిస్టుపార్టీ సందేశాన్ని విజయవాడ నియోజక వర్గంలో ప్రతి ఓటరుకూ అందజేసే లక్ష్యాన్ని విద్యార్థి, యువజన సమాఖ్యలు చేపట్టాయి.

జిల్లా ప్రచార కార్యక్రమంలో ప్రారంభంగా ఈ నెల 13 వ తేదీ విజయవాడ, కంకిపాడు, మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేటలలో, విద్యార్థి, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన సైకిల్ ర్యాలీలు జరపాలని జిల్లా విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన విద్యార్థి యువజన సమాఖ్యల ఆఫీసు బేరర్ల సమావేశం నిర్ణయించింది.

27 వ తేదీ పార్లమెంటరీ నియోజకవర్గంలోనిఅన్నికేంద్రాలలో విద్యార్థి యువజన వదనులు జరపాలని సమావేశం నిర్ణయించింది.

గుంటూరుజిల్లా ఎయిడెడ్ పాఠశాలలకు వెంటనే గ్రాంట్లు విడుదల
శ్రీ జయరావు విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 8

గుంటూరుజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలకు వెంటనే గ్రాంట్లు విడుదలచేసి ఉపాధ్యాయులకు,ఉపాధ్యాయేతరసిబ్బందికి జీతాలు లభించే అవకాశం కల్పించ వలసిందిగా గుంటూరు సిటీ టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ జయరావు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు డైరెక్టరుకు ఆయన ఒక టెలిగ్రాం పంపారు.

డిసెంబరునుండి గుంటూరుజిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు అందడం లేదు.

ఈ విషయం గురించి జిల్లా విద్యాశాఖ అధికారిని విశాలాంధ్ర విలేకరి ప్రశ్నించగా హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్‌కార్యాలయంలో జరిగిన జాప్యం వలన యీ గ్రాంట్ల విడుదల నిలిచిపోయిందని, వెంటనే గ్రాంట్లు విడుదల అయ్యేలా చూడగలమని చెప్పారు.

గుంటూరుజిల్లాలో ఎయిడెడ్ హైస్కూళ్లు 70 వున్నాయి. ఇదే పరిస్థితి హైదరాబాద్, మరికొన్నిచోట్ల కూడా నెలకొని వుందని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

జీపు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కొటాయం, ఫిబ్రవరి 8

మేనల్లుడి వివాహానికై పెళ్ళికొడుకుతో పాటుగా ప్రయాణిస్తున్న జీపుకు జరిగిన ప్రమాదంలో పెండ్లికుమార్తుని మేనత్త, మేనమామలు తీవ్రంగా గాయపడ్డారు.

ఇక్కడకు సమీపంలో వున్న పదల్తూర్ వద్ద నేటి ఉదయం ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగినప్పుడు జీపులో 6 గురు ప్రయాణీకులున్నారు.

వీరిరువురు మినహా మిగిలిన అందరూ ఎటువంటి ప్రమాదం లేకుండా తప్పించుకున్నారు. సాయంత్రం జరగవలసిన వివాహం మామూలుగానే జరిగింది.

కత్తి సారా త్రాగి ఐదుగురు మృతి

జునాగడ్, ఫిబ్రవరి 8

కత్తిసారా త్రాగి ఇక్కడికి 50 కిలోమీటర్ల సమీపంలోని పోర్‌బందర్ వద్ద ఐదియానాలో ఐదుగురు మృతి చెందారని నేడిక్కడికి సమాచారం అందింది.

వివాహ విద్యాలయ సమయంలో ఈ సారాను ఎర్పాటు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. నలుగురు అక్కడే మృతి చెందారు. ఒకరు పోర్‌బందర్ ఆస్పత్రిలో మరణించారు.

దేశంలో నిజమైన సుస్థిరత ఏర్పాటు
ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

స్వాతంత్ర్యానంతరం మొదటి సారిగా నేడు దేశం ని మైన సుస్థిరతను సాధించిందని, భారత దేశ విధానాలను విమర్శించేవారు సైతం ఈ విషయాన్ని అంగీకరించారని ప్రధాని శ్రీమతి గాంధీ నేడు చెప్పారు.

తనకు మద్దతునుతెలిపేందుకు తన నివాస భవనంవద్దకు వచ్చిన న్యాయవాదుల సద్దేశించి ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు. భారత దేశం సాధించిన సుస్థిరతను అభినందిస్తూ ఒక్క దేశం నుండి మాత్రమే సందేశంరాలేదని ఆమె అన్నారు.

రాజకీయ సుస్థిరత, వివిధ రంగాలలో సాధించిన పురోగతి, త్వరితగతిన ఆర్థిక పురోగతి సాధనకు అవసరమైన ప్రాతిపదిక నేర్పరిచాయని ఆమె చెప్పారు.

అస్థిరీకరణ శక్తులను వ్యతిరేకంగా ప్రధాని పాగిస్తున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకు ప్రధాని నివాసం వద్దకు వచ్చిన న్యాయవాదులకు శ్రీ లలిత్‌మోహన్ నాయకత్వం వహించారు.

28 మంది న్యాయవాదులు ఒకసంయుక్త ప్రకటన చేస్తూ శ్రీ జగజీవన్‌రామ్ తర్వాత మంది దేశం ని మైన సుస్థిరతను నాశనం చేస్తారని అన్నారు. ప్రధానికి వారు పూర్తి తోడ్పాటును ప్రకటించారు.

ఈ ప్రకటనపై సంతకం చేసిన వారిలో శ్రీయుతులు ఎ. పి. శర్మ, యం. సి. భండారే, జె. కె. శ్రీవాస్తవా, ఆర్. పి. కపూర్, కె. యం. కె. నాయర్‌లువున్నారు.

అర్యసమాజ్, స్వాతంత్ర్య యోధుల ప్రతినిధులు, వివిధ జీవనరంగాలకు చెందిన ప్రజలు నేడు ప్రధానిని కలుసుకొని తమ మద్దతును తెలియచేశారు.

అప్పర్ కృష్ణాకు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం

బెంగళూరు ఫిబ్రవరి 8

కర్నాటకలో అప్పర్ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణానికిగాను 266 కోట్ల రూపాయల సహాయాన్ని అందజేసేందుకు ప్రపంచ బ్యాంకు ఆసక్తి చూపుతోందని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియ చేశారు.

ప్రపంచ బ్యాంకు పరిశీలక బృందం ప్రాజెక్టును దర్శించిందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదించిందని ఆ ప్రతినిధి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం 1983 నాటికి పూర్తి అవుతుంది. నిర్మాణ కార్యక్రమాన్ని రెండు దశలవారీగా చేపడతారు మొదటి దశ నిర్మాణం 1981 నాటికి పూర్తవుతుంది. మొదటి దశలో రెండు పెద్ద టన్నెల్స్ నిర్మాణంతోపాటు సివర్ ఇంజనీరింగ్ పనులు పూర్తవుతాయన్నారు.

దీనికొరకు ఇంతవరకు ఖర్చు చేసిన 32 కోట్ల రూపాయలతో పాటు మరో రు. 123 కోట్లు ఖర్చవుతుందని అధికార ప్రతినిధి చెప్పారు.

మొదటిదశ నిర్మాణం పూర్తి అయిన తర్వాత 1.6లక్షల హెక్టార్ల భూమికి నీరు అందుతుందని, ప్రాజెక్టు మొత్తం పూర్తిఅయిన తర్వాత 4 లక్షల హెక్టార్ల భూమికి నీరు అందుతుందని ఆయన చెప్పాడు.

ఈ సంవత్సరం మధ్య కాలానికి ప్రపంచ బ్యాంకుతో ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి.



11 ఏళ్ళ బాలునికి బలవంతంగా కుటుంబ నియంత్రణ
(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ ఫిబ్రవరి 8

11 సంవత్సరాల బాలునికి బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన ఘటన యిక్కడ వెల్లడయింది

ఈ బాలుని తండ్రి శ్రీ కొమిరి వెంకటేశ్వర్లు విశాలాంధ్ర విలేకరికి యీ ఘటన గూర్చి తెలిపారు.

ఈ ఘటనపై వివారణ జరిపేందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీ వెంకటేశ్వర్లు సబ్‌కలెక్టర్‌కు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

ఈనెల 2 వ తేదీరాత్రి తన కుమారుడు వెంకటరమణవిజయవాడలో కొత్త పేట చేనల మార్కెట్‌కు తన తమ్మునికి అన్నం తీసుకువచ్చి అక్కడే నిద్రించాడని తెలిపాడు. ఆ రోజు రాత్రి కొంత మంది వ్యాన్‌లో బలవంతంగా తీసుకు వెళ్ళి ఆపరేషన్ చేశారని తెలిపాడు. అది కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అని తర్వాత డాక్టర్లు ధృవీకరించారని తెలిపాడు.

పాత వ్యాక్సరీ సమీపాన ఈ ఆపరేషన్ జరిగినట్లు అనుమానించబడుతున్నది.

కేరళ కాంగ్రెసు అభ్యర్థుల జాబితా
శ్రీ జాకబ్ వివరణ

అలెప్పి, ఫిబ్రవరి 8

కేరళ శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో ప్రస్తుత రాష్ట్ర శాసనసభలో తమ పార్టీ సభ్యులయిన 9 వుంది తమ తమ నియోజకవర్గాల నుండి తిరిగి పోటీ చేస్తారని కేరళ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జాన్ జాకబ్ గత సాయంత్రం ఇక్కడ చెప్పారు.

కేరళ కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను పార్టీ ఉన్నతాధికార కమిటీ తయారు చేస్తున్నదని, వచ్చే గురువారం లోపుగా జాబితా విడుదల చేయబడుతుందని చెప్పారు.

తమ పార్టీ కి అధికార ఐక్య సంఘటన 25 సీట్లను కేటాయించిందని, అయితే యీ విషయంలో ఐక్య సంఘటన యింకా తుది నిర్ణయం తీసుకోవలసి వుందని ఆయన చెప్పారు.

ఐక్య వేదికలపై ఎన్నికల ప్రచారం
శ్రీ జూపూడి సూచన

గుంటూరు, ఫిబ్రవరి 8

లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే వివిధ రాజకీయ పార్టీలు ఐక్య వేదిక పై బహిరంగ సభలను ఏర్పరచి తమ తమ పార్టీల కార్యక్రమాలను వివరించాలని జనతాపార్టీ నాయకులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ నేడు యిక్కడ ఒక ప్రకటనలో సూచించారు

ఇందువల్ల వివిధ పార్టీల రాజకీయ అభిప్రాయాలు, ఎన్నికల ప్రణాళికలను ప్రజలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయపడిన ఘటనలను నివారించవచ్చునని, ప్రజాస్వామ్యానికి వాస్తవమైన విధానం ఇదేనని ఆయన అన్నారు.

ఐక్య సభల కయ్యే ఖర్చును వివిధ పార్టీలు దామాషా పద్ధతిలో భరించ వచ్చునని ఆయన చెప్పారు.

సీట్ల సర్దుబాటు పై కాంగ్రెసుతో అంగీకారం
పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 8

పార్లమెంటులో ప్రజాతంత్ర శక్తులను పటిష్టపరచే మౌలిక దృక్పథంతో కాంగ్రెసుతో ఎన్నికల సర్దుబాటుకు అంగీకరించి, 8 సీటుకు పోటీ చేస్తున్నట్లు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి ప్రకటించింది.

రాష్ట్రంలోని 42 సీట్లలో కాంగ్రెస్ పార్టీ 34 సీట్లకు, కమ్యూనిస్టు పార్టీ 8 సీట్లకు పోటీ చేయనున్నాయి.

సదాలక్ష్మి రాజీనామా

హైద్రాబాదు, ఫిబ్రవరి 8

రాష్ట్ర మాజీమంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి నేడు ఎ. ఐ. సి. సి. కి కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

కిషోర్ తొలగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

కాంగ్రెస్ పార్టీనుండి శ్రీ కిషోర్‌లాల్‌ను ఆరు సంవత్సరాల పాటు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అమర్‌నాథ్ చాలా తొలగించారు.

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయన కాంగ్రెస్ పక్ష నాయకుడు. శ్రీ జగజీవన్‌రామ్ ఏర్పాటుచేసిన "కాంగ్రెస్ వర్ కెమొక్రసీ"లో జేరుతున్నట్లు ఆయన నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

స్వేచ్ఛగా ఎన్నికలు
రాజ్‌నారాయణ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఎన్నికలను స్వేచ్ఛగానూ, సక్రమంగానూ ప్రజాతంత్రంగానూ నిర్వహించాలని తమ పార్టీ కోరుతున్నదని జనతాపార్టీ నాయకులు శ్రీ రాజ్‌నారాయణ్ నేడిక్కడ చెప్పారు.

ఈరోజు ఉదయం శ్రీ మొరార్జీదేశాయ్‌తోనూ, శ్రీ జగజీవన్‌రామ్‌తోనూ పార్టీ వ్యవహారాలపై సంప్రదింపులు జరిపానని ఆయన తెలిపాడు.

లక్నోలోవున్న శ్రీచరణ్‌సింగ్‌తో కూడా తాను టెలిఫోన్‌లో సంభాషించానని ఆయన చెప్పారు. కేంద్ర హోంశాఖ సైడ్‌మంత్రి శ్రీ ఓం మెహతాతో కూడా తాను టెలిఫోన్‌లో సంభాషించానని ఆయన తెలిపాడు.

ఎన్నికల్లో శివసేన "తాటస్థ్యం"

బొంబాయి, ఫిబ్రవరి 8

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో శివసేన తటస్థంగా వుంటుందనీ, ఇది శివసేన అధికార నిర్ణయమనీ అయితే ఎన్నిక చేసుకోవలసి వచ్చినచో శ్రీమతి గాంధీ నాయకత్వాన గల కాంగ్రెసుకు ప్రాధాన్యత యివ్వగలనని నేడు యిక్కడ శివాజీ పార్కులో జరిగిన సభలో శివసేన అధినేత శ్రీ బాల్ ఠాకరే ప్రకటించారు.

జనతా పార్టీని, శ్రీ జగజీవన్‌రామ్ ఆయన అనుచరులను శ్రీ ఠాకరే తీవ్రంగా విమర్శించారు. అవకాశవాదంతో కాంగ్రెసుపార్టికి ద్రోహం తలపెట్టారని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఓటర్లు ప్రజాస్వామ్యం, నియంతృత్వాలలో ఏదోఒకటి ఎన్నుకోవడం కాదనీ, ప్రజాస్వామ్యం, జనతాపార్టీ పాలనలో రాదోనే ఆందోళన, వీనిలో ఏదో ఒకదానిని ఎన్నుకోవలసి వుంటుందని అన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ "గాన్ విత్ ది విండ్" అని ఆయన మహాత్మాగాంధీకు మరువలేని ద్రోహం చేశాడని విమర్శించారు.

కొన్నిచోట్ల ఏర్పడ్డ కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసుల పొత్తును ఆయన విమర్శించాడు. "దేశానికి మహా విపత్తుగా పరిణమించిన" కమ్యూనిస్టులనుండి దూరంగా వుండాలని కాంగ్రెసుకు ఆయన సలహా యిచ్చాడు.

రాష్ట్రపతికి స్వల్ప అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ప్రస్తుతం మలేసియాలో పర్యటిస్తున్న భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అస్వస్థత కారణంగా నేటి కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.

వైద్యుల సలహాపై ఆయన కార్యక్రమాలు రద్దు చేసుకున్నారని నేటి రాత్రి ఇక్కడ అధికారయుతంగా తెలిపారు.

ఆందోళన చెందవలసిన పని లేదని ముందు జాగ్రత్త కొరకు ఈ సలహాను పాటించారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

సోయుజ్-24 చే 12 భూ ప్రదక్షిణలు

మాస్కో, ఫిబ్రవరి 8

సోయుజ్-24ను అంతరిక్షంలోకి ప్రయోగించిన అనంతరం 17 గంటలలో భూమి చుట్టూ 12 ప్రదక్షిణలు జరిపినట్లు సోయుజ్‌లోని అంతరిక్ష యాత్రికులు చెప్పారు.

ఉత్తర్ణులయిన ప్రకారం తాము తమ కార్యక్రమాలను సాగిస్తున్నామని కమాండర్ విక్టర్ గోర్బాట్కో భూతల కంట్రోల్ కేంద్రానికి తెలిపారు.

అపర కృష్ణుడు

బొంబాయి, ఫిబ్రవరి 8

భిక్షకవృత్తి నిర్మూలన చట్టం కింద ఇక్కడి మేజిస్ట్రేట్ కోర్టుకు పోలీసులు ఒక నిర్భాగ్యుడిని హాజరు పరచినపుడు కోర్టు వాతావరణమంతా ఆందోళనకరంగా తయారై నిర్వహణ స్తంభించిపోయింది.

ప్రసవవేదన పడుతున్న నిరుద్యోగి వల్ల ఏర్పడ్డ అసాధారణ పరిస్థితిని ఎదుర్కొనేందుకు మేజిస్ట్రేటు, కోర్టు కార్యకలాపాలను నిలిపివేసి కోర్టు మూలను భాగ చేయించి, "ప్రసూతి వార్డు"గా మార్చారు.

మూడు, నాలుగు నిమిషాలలోనే అమె ప్రసవించడంతో కోర్టును అపరించిన ఉద్రిక్త, నిశ్శబ్ద వాతావరణం సడలింది. కేకలతో తొలగిపోయింది. తల్లి, పిల్లను ప్రక్కనున్న ఆసుపత్రికి తరలించారు.

పట్టాలు తప్పిన ప్యాసింజర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

వరూబాబాదు-ఆగ్రా ప్యాసింజర్ రైలు నేటి ఉదయం ఆరోన్-షికోహాబాద్ స్టేషన్‌ల మధ్య పట్టాలు తప్పినట్టు ఉత్తరరైల్వే అధికార ప్రకటన తెలిపింది.

ఇంజన్, నాలుగు ప్రయాణీకుల పెట్టెలు పట్టాలు తప్పాయి. డ్రైవర్, ఫైర్‌మన్ గాయపడ్డారు.

విక్రంశీల ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భాగల్‌పూర్ - ఢిల్లీల మధ్య విక్రంశీల ఎక్స్‌ప్రెస్ రైలు గత రాత్రి ప్రకటించినట్లుగా ఈనెల 25 న కాక ఈనెల 14 న ప్రారంభించడం జరుగుతుందని రైల్వేశాఖ నేడు ప్రకటించింది.

రైల్వేమంత్రి శ్రీ కమలాపతిత్రిపాఠీ ఈనెల 14 న భాగల్‌పూర్‌లో ఫ్లాగ్ అప్ యిచ్చి వీడ్కోలు చెప్తారు. భాగల్‌పూర్‌లో 14 వ తేదీ సాయంత్రం గం॥ 4.15 నిమిషాలకు బయలుదేరి మరునటిరోజు ఉదయం గం॥ 11.45 నిమిషాలకు ఢిల్లీ చేరుతుంటుంది.

జగ్‌జీవన్‌రామ్‌పై పరోక్ష విమర్శ

అగ్రా, ఫిబ్రవరి 8

గత 30 సంవత్సరాలుగా శ్రీ జగజీవన్ రామ్ ప్రవర్తనను, పాత్రను గమనిస్తున్న నేను ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేయటం వల్ల ఆశ్చర్యం చెందటం లేదని కేంద్ర పరిశ్రమల, పౌరసరఫరాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. పి. మౌర్య చెప్పాడు.

అగ్రాలో గత రాత్రి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నాడు. ఇన్నాళ్ళుగా శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రవర్తన వెనుక ఐడిన తరగటలకు వ్యతిరేకంగా వున్నదని అన్నాడు.

అత్యవసర పరిస్థితి ప్రకటించాక దేశం నుండి పురోగతి సాధించింది. విదేశీ వాణిజ్యం పెరిగింది. విదేశీ నిల్వలు దాదాపు రెట్టింపయ్యాయి. ద్రవ్యోల్బణ అరికట్టబడింది. స్మగ్లింగ్, బ్లాక్ మార్కెటింగ్ అరికట్టబడింది అని ఆయన చెప్పాడు.

తమిళనాడులో సీట్ల సర్దుబాటు
డి.యం.కె. ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి 8

తమిళనాడు, పుదుచ్చేరి లోక్‌సభ ఎన్నికలలో మొత్తం 40 సీట్లలో రెండు సీటు మార్క్సిస్టుపార్టికి ఇచ్చి, మిగిలిన 38సీట్లకు డి. యం. కె, జనతాపార్టీలు సమానంగా పంపిణీ చేసుకోవాలని డి.యం.కె. ప్రతిపాదించింది.

జనతా పార్టీ నాయకులు శ్రీ సంజీవరెడ్డితో రెండు రోజుల తర్వాత అనంతరం డి. యం. కె. నాయకులు శ్రీ కరుణానిధి పత్రికల వారితో మాట్లాడుతూ పై విషయం చెప్పారు

నేడిక్కడ జరిగిన డి. యం. కె. పార్టి మెంటరీ బోర్డు సమావేశంలో పై నిర్ణయం తీసుకోబడింది, 19 కంటే తక్కువ సీట్లకు డి. యం. కె. పోటీచేసే సమస్యే లేదని ఆయన చెప్పారు.

డి. యం. కె. ప్రతిపాదన తనకు ఈ సాయంత్రమే అందిందని, ఈ ప్రతిపాదనపై జనతాపార్టీ వ్యాఖ్యానించే ముందుగా రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రన్ పార్టీకార్యవర్గ సభ్యులతో చర్చించవలసి వుందని చెప్పారు.

కాంగ్రెసును, దాని సహచరులను ముఖాముఖి దుర్కొనేందుకు డి యం కె జనతాపార్టీ నాయకులు ఒక అవగాహనకు రావాలన్న విశ్వాసం తమకు వుందని అన్నారు.

సీట్ల సర్దుబాటుపై ఏమునా విచారమున్నదా అని ప్రశ్నించగా నిండికేట్, జనతాపార్టీలాని ఇతర భాగస్వామ్య పార్టీలను ఇముడ్చుకోవటమే ప్రస్తుత సమస్య అని అన్నారు ప్రస్తుతం ఒక నిర్ణయానికి రాకపోయినప్పటికి నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి రోజయిన ఫిబ్రవరి 21 లోపుగా ఒక అవగాహనకు రావచ్చునని చెప్పారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకుగాను జనతాపార్టీతో ఎన్నికల సర్దుబాటుకు తుది దూస మిత్రవలసిందిగా టెలిఫోన్‌ద్వారా జరిపిన సంభాషణలో శ్రీకరుణానిధిని శ్రీ ఫీలుమోడి కోరారు.

తాను, శ్రీ కె రాజారామ్ గత రాత్రి నేడు ఉదయం శ్రీయుతులు సంజీవరెడ్డి పి. రామచంద్రన్‌లతో చర్చలు జరిపామని శ్రీ కరుణానిధి చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ 6 స్థానాలకు పోటీ
బీహార్‌లో

పాట్నా, ఫిబ్రవరి 8

మార్చిలో జరిగే లోక్‌సభ ఎన్నికలలో ఆరు స్థానాలకు పోటీ చేయాలనిమార్క్సిస్టు పార్టీ బీహార్ కమిటీ నిర్ణయించింది.

ఆరు స్థానాలు, బెగుసరాయ్, మోతిహారి, బెగుసరాయ్, ఆగరియ, జంషెడ్‌పూర్, రాంచి.

మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్ ఎన్. శ్రీవాస్తవ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా తెలిపారు.

మీసా క్రింద ముగ్గురు, డి. ఐ ఆర్, క్రింద 28 మంది ఆ పార్టీ కార్యకర్తలు జైలులో వున్నట్లు తెలిపారు. మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ ప్రమోద్ దాస్ గుప్తా కూడా మంత్రికా గోష్ఠిలో పాల్గొన్నారు.

ఎన్నికల సర్దుపాట్ల విషయమై అడిగిన ప్రశ్నకు శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా సమాధానమిస్తూ,ఈ పరిస్థితులలో చెప్పేందుకు సాధ్యపడదన్నారు.

కాంగ్రెస్ వ్యతిరేక వోట్లు చీలకుండా చూడటమే తమ పార్టీ ప్రధాన ధ్యేయమని శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా అన్నారు.

ఫిబ్రవరి 14 నుండి సర్కారియాకమిషన్ విచారణ ప్రారంభం

మద్రాసు, ఫిబ్రవరి 8

ప్రభుత్వ అధికార దుర్వినియోగం, అవినీతి అరోపణలపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి (డి.ఎం.కె.) ఆయన క్యాబినెట్ మంత్రులు కొంతమందిపై ఫిబ్రవరి 14 వ తేదీ నుండి 9 రోజులపాటు సర్కారియా కమిషన్ విచారణ జరుపుతుంది.

వందదాల కుంభకోణం కేసుకు సంబంధించిన వాదనలను ఫిబ్రవరి 14, 15 తేదీలలో సర్కారియా కమిషన్ వింటుంది. ఈ కేసులో శ్రీ కరుణానిధి, శ్రీ ఎ. యు. షణ్ముగం వున్నారు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో సాక్షులను విచారిస్తుంది. ఫిబ్రవరి 21, 22, 24 తేదీల్లో తిరువల్లేరి జిల్లాలోని భూమి అభివృద్ధి బ్యాంక్‌కు చెందిన కేసును పరిశీలిస్తుంది. ఈ కేసులో శ్రీ వడియట్ నాథ్ వున్నారు.

సమయానల్లూరు దర్శన్ కేంద్ర అమ్మకాలకు సంబంధించిన కేసు రికార్డు సాక్ష్యాన్ని ఫిబ్రవరి 18, 19 తేదీల్లో పరిశీలిస్తుంది. ఈ కేసులో ఒ. ఎ. రామన్ వున్నారు.

వ్యాయమూర్తి శ్రీ ఆర్.ఎన్.సర్కారియా నగరానికి ఫిబ్రవరి 12 వ తేదీన వస్తారు.

కరుణానిధి అభ్యర్థన త్రోసివేత

గోపుర కుంభకోణం కేసును ప్రత్యేక న్యాయమూర్తి విచారిందదాన్ని నిలుపుదల చేయాలంటూ శ్రీ కరుణానిధి తరపున పెట్టిన పిటిషన్ మద్రాసు హైకోర్టు నేడు తిరస్కరించింది.

పిటిషన్ పరిశీలించిన అనంతరం న్యాయమూర్తి శ్రీ జి. రామానుజం, సీనియర్ శ్రీ పి. గోవిందరాజులతో కూడిన బెంచి తమ తీర్పుకు ఉత్తర్వులు జారీ చేస్తూ, పై మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

గుజరాత్ కాంగ్రెస్ అభ్యర్థుల్లో పలువురు కొత్తవారికి స్థానం
26 స్థానాలలో 18 కి అభ్యర్థుల ఎంపిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

గుజరాత్‌లో లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులలో పలువురు కొత్తవారికి అవకాశం కల్పించబడింది.

కేంద్ర ఎన్నికల కమిటీ నేడు ఎడతెగ చేసిన 18 మంది అభ్యర్థుల జాబితాలో కేవలం 6గురు మాత్రమే పాత వారు వున్నారు. ఈ అరుగురిలో మాజీ రాజా శ్రీపతేసింగ్‌రావు గైక్వాడ్ కూడా వున్నారు

బ్యాంకింగ్ కమిషన్ అధ్యక్షులు, గత ఫిఫ్టీ వరకు రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి అయిన శ్రీ మనూభాయ్‌షా సురేంద్ర నగర్ నుండి పోటీ చేస్తారు

శ్రీయుతులు మహేంద్రమ్ మెహతా, డాక్టర్‌సింగ్‌జడేజా, సత్వర్‌లాల్ వకీల్, పోపట్‌లాల్‌జోషి, డి. డి. దేశాయ్‌లకు తిరిగి పార్టీ అభ్యర్థిత్వం ఇవ్వబడింది.

శ్రీ మొరార్జీ దేశాయ్ పోటీచేసే సూరత్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ సోవరిన్సు పాలీ నాయకుడు శ్రీ జస్వంత్ దాహాన్ పోటీ చేస్తాడు.

డాక్టర్ జీవరాజ్ మెహతా, రసిక్‌లాల్ పారిక్ ప్రవీణ్‌సింగ్ జోలంకి వంటి ప్రముఖులు పేర్లు నేటి జాబితాలో కనిపించలేదు. మరో 8 నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించవలసివుంది.

కొత్త అభ్యర్థులలో 7 గురు గతంలో ప్రతిపక్ష పార్టీలు గెలుపొందిన నియోజకవర్గాల నుండి పోటీ చేయనున్నారు.

రాజ్యసభ సభ్యునికి లోక్‌సభ సీటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

రాజస్థాన్‌లోని ఒకే లోక్‌సభ స్థానాన్ని రాజ్యసభలోని కాంగ్రెసు పార్టి డిప్యూటీ చీఫ్ విప్ శ్రీ మొహమ్మద్ ఉస్మాన్ ఆరిఫ్‌కి కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం నేడు కేటాయించింది

సవాయ్ మధోపూర్ (షెడ్యూల్డ్ తెగలు) నియోజకవర్గంనుండి శ్రీ చుత్తన్‌లాల్ తిరిగి పోటీ చేస్తాడు.

దీనితో, రాజస్థాన్‌లోని 25 సీట్లలో 24 సీట్లకు అభ్యర్థుల ఎంపికను సి.ఇ.సి. పూర్తి చేసింది.

పకాల్ స్థానానికి అభ్యర్థిని యింకా నిర్ణయించలేని పుంచి లోగత కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శ్రీకృష్ణ మోడి యిక్కడ గెలిచాడు.

బరోడా డైనమైట్ కేసు విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

బరోడా డైనమైట్ కేసు నిందితులు 23 మందిలో ఒకరైన కీర్తిభట్ అస్వస్థతకు గురైనందున అ.ఫావర్ భరత్. సి. పటేల్ విచారణనుకోర్టునేడు రేపటికివాయిదా వేసింది.

తనపరోక్షంలో కేసువిచారణను సాగించవద్దని ముద్దాయిలుంగి తనకు ఆదేశాలు అందాయని ముద్దాయి తరపు న్యాయవాది పేర్కొనటంతో న్యాయమూర్తి కేసు విచారణను రేపటికి వాయిదా వేశారు.

జయప్రకాశ్ పంజాబ్ పర్యటన
ఈనెల 25, 26 తేదీలలో

చండీఘర్, ఫిబ్రవరి 8

పంజాబ్‌లో జనతాపార్టీ, అకాలీదళ్ అభ్య

ప్రజాతంత్ర విరుద్ధ పోకడలకు కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటన

ఒంగోలు నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశంలో శ్రీ వై. వి. కృష్ణారావు వివరణ

ఒంగోలు, ఫిబ్రవరి 8

మనదేశ ప్రజాస్వామిక వ్యవస్థను, పార్లమెంటరీ సంస్థలను నిర్వీర్యం మొనర్చడానికి జరుగుతున్న ప్రయత్నాలను అమ్ము చేసేందుకు రామన్నలోక్ సభలో కమ్యూనిస్టుపార్టీ ఇలాన్ని పెంచడంతోపాటు ప్రజాతంత్ర శక్తుల్ని గెలిపించాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు ఇక్కడ పక్కాణించారు.

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశంలో ఆయన నిన్న ప్రసంగించారు. జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వల్లూరి అంజయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ, ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు పరచలేదని, ప్రభుత్వ విధానాలు ఆచరణలో రైతాంగానికి ఇటు వ్యవసాయ కార్మికులకు నష్టకరంగా వున్నాయన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పేద ప్రజల హక్కుల కొరకు, ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు పోరాడుతున్న దన్నారు. దేశంలో అధ్యక్ష తరహా పాలనకై జరిగిన కుట్రను పార్టీ బహిర్గతం చేసిందని వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యమొనర్చడానికై ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ పెత్తందారీ ధోరణుల కాంగ్రెస్‌లోని వారికి కూడా బాధ కలిగిందనీ, దీని పరిణామంగానే శ్రీ జగజీవన్‌రామ్ వంటివారు కాంగ్రెస్ నుండి వైదొలగి ప్రజాస్వామ్య పరిరక్షణకు నిర్దిష్ట కార్యక్రమం ప్రకటించారని ఆయన వివరించారు.

విప్లవ వాగాడంబరాన్ని ప్రదర్శించే మార్క్సిస్టుపార్టీ అభివృద్ధి నిరోధక శక్తులతో కూడిన జనతాపార్టీతో పొత్తుకు రావడాన్ని శ్రీ కృష్ణారావు నిశితంగా విమర్శించారు. ఇటువంటి అవకాశవాద రాజకీయాలను ప్రజలు గమనించాలని కోరారు.

శ్రీ శ్రీరాములు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదవల్లి శ్రీరాములు ఒంగోలు నియోజకవర్గంలోని పరిస్థితిని సమీక్షిస్తూ, రాష్ట్రంలో చిచ్చుపెట్టిన కేంద్రాలు ఉద్యమాలకు వ్యతిరేకంగా రాష్ట్ర సమైక్యతా పరిరక్షణ కొరకు, బిహార్‌లో జయప్రకాశ్ నారాయణ్ సంపూర్ణ విప్లవానికి వ్యతిరేకంగా నిర్వహించిన పీరోచిత పాత్రను పేర్కొన్నారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు కొరకు, భూమిలేని పేదలకు భూమి కొరకు ఇళ్ళస్థలాల కొరకు తీవ్రమయిన కృషి జరిపింది కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని ఉద్ఘాటించారు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ యల్లమందారెడ్డి

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి ప్రసంగిస్తూ సామాన్య ప్రజల హక్కులకై పోరాడే శక్తిగా కమ్యూనిస్టుపార్టీ నిరంతర నిర్లక్ష్యాత్మక పాత్ర వహించేందుకు గాను కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

ఎన్నికలలో ఇతర పార్టీలు అనుసరించే ఎత్తు జిత్తులను జాగరూకతతో వ్యవహరించాలని కోరారు. ప్రజాతంత్ర శక్తులు బలపడి ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రజా జీవితంలో మరింతగా పేళ్ళూనాలని వాంఛించే వారందరూ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

రు. 50 వేల వాగ్దానం

ఎన్నికల ప్రచార నిధికై శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి చేయగా, ఒంగోలు తాలూకా నుండి రు. 14 వేలు, అద్దంకి తాలూకా నుండి రు. 5 వేలు, పొదిలి తాలూకా నుండి రు. 5 వేలు, కనిగిరి తాలూకా నుండి రు. 5 వేలు, చీరాల తాలూకా నుండి రు. 5 వేలు, కందుకూరు తాలూకా నుండి రు. 10 వేలు, కావలి తాలూకా నుండి రు. 5 వేలు, ఉదయగిరి తాలూకా నుండి రు. 1 వెయ్యి వాగ్దానాలు వచ్చాయి.

ప్రచార కమిటీ

శ్రీ పెదవల్లి శ్రీరాములు కన్వీనర్‌గా 25 మందితో ఎన్నికల ప్రచార కమిటీని ఏర్పాటు చేశారు.

అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని, ఎన్నికల ప్రచారానికి అన్ని అవరోధాలు తొలగించి స్వేచ్ఛగా ఎన్నికలు జరిపించాలని రాజకీయ ఖైదీలందరినీ తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది.

పై ఎన్నికల నిధిగాక, పార్టీ నిధికింద మరో లక్ష రూపాయలు విరాళాలకై జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది. (వి. వి.)

8 రకాల వ్యక్తులకు పోస్టుద్వారా ఓటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఎన్నికలలో పోస్టుద్వారా ఓటు చేసేందుకు ఎనిమిది రకాల వ్యక్తులకు మాత్రమే హక్కు వుంది.

భారత రాష్ట్రపతి, గవర్నర్లు, ఎన్నికల డ్యూటీమీద వున్న ఓటర్లు తమ ఓట్లను పోస్టుద్వారా వేయవచ్చు

వీరికి తోడుగా, దేశ సైనిక దళాల సభ్యులు, 1950 సైనిక చట్టానికి చెందిన అంశంలో మార్పులు వున్నాలేకున్నా ఏ సైనిక దళ సభ్యుడు, ఒక రాష్ట్రానికిచెందిన పోలీసు దళాల సభ్యులు యితర రాష్ట్రాలలో పని చేసే వారు, భారత ప్రభుత్వ తంతి-తపాలా శాఖ క్రింద పని చేస్తూ యితర దేశాలలో వున్న సభ్యులు, పైన తెలిపిన శాఖలకు చెందిన వారిలో భర్తతో అక్కడే నివసిస్తున్న భార్యలు కూడా పోస్టు ద్వారా ఓటు వేయవచ్చు

ఏ చట్టం క్రిందనే వారిచ్ఛందంలోవున్న వారికి పోస్టల్ బ్యాలెట్ వర్తిస్తుంది

పైన తెలిపిన వారిలో ఒకటి నుండి ఐదు వరకుచెప్పిన అంశాలలో వున్నవారు తమ తమ నియోజకవర్గాలలో ఓటర్ల జాబితాలలో పేర్లు నమోదై యుండాలి

పైన తెలిపిన అన్ని రకాల వ్యక్తులతో పాటుగా ప్రత్యేక ఓటర్లు, ఎన్నికల డ్యూటీ మీద వున్న ఓటర్లకు కూడా యిది వర్తిస్తుంది.

ప్రత్యేక ఓటర్ల క్రింద భారత రాష్ట్రపతి మరి రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర లేకరాష్ట్రాల క్యాబినెట్ మంత్రులు, ప్రధానాకా సంఘ డిప్యూటీ చైర్మన్, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ, రాష్ట్రాల స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు, లోక్‌సభ స్పీకర్, అసెంబ్లీ స్పీకరు శాసన మండలి అధ్యక్షులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లోక్‌సభ, అసెంబ్లీల డిప్యూటీ స్పీకర్‌లు రాజ్యసభ లేక శాసన మండలి ఉపాధ్యక్షులు, పార్లమెంటరీ కార్యదర్శులు.

ఎన్నికల డ్యూటీవున్న పోలీసు అధికారిగాని, లేక ఎన్నికింగ్ ఆఫీసర్‌గాని ఎన్నిక జరుగుతున్న పోలింగ్ బూతులోకూడా ఓటు చెయ్యవచ్చు.

కాంగ్రెస్ నుండి శ్రీమాధురి బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

రద్దయిన లోక్‌సభసభ్యులు శ్రీ కుమార్ మాధురి కాంగ్రెసుపార్టీ నుండి బహిష్కరించినట్లు ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజు నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ మాధురి ఒరిస్సాలోని కెంజార్ నియోజకవర్గం నుండి 1971 లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

కాంగ్రానుండి కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ

హిమాచల్ ప్రదేశ్‌లో

సిమ్లా, ఫిబ్రవరి 8

హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీ చేయాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

కాంగ్రానుండి ప్రముఖ న్యాయవాది బిదిలాల్‌ను అభ్యర్థిగా ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ప్రకటించింది.

వాహనాల వాడుకకు అధికారుల ఆంక్షలు

జనతాపార్టీ కార్యదర్శి ఆరోపణ

హైదరాబాదు, ఫిబ్రవరి 8

రాయలసీమ జిల్లాలలో టాక్సీలు, లారీలు తదితర వాహనాలను కాంగ్రెస్ మినహా ఇతర రాజకీయ పార్టీలకు యివ్వరాదని ప్రాంతీయ రవాణా అధికారులు అసరేటర్‌లను బెదిరిస్తున్నట్లు జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. రామారావు నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ఆరోపించారు.

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజయవాడ ఆర్య వైశ్య మహాసభలో చేసిన ప్రసంగ వాక్యాలను కొన్నింటిని శ్రీ రామారావు విమర్శించారు.

జనసంఘానికి సంబంధించిన తొమ్మిది మంది కార్యకర్తలను ఆర్.యస్.యస్. గా పేర్కొంటూ ప్రభుత్వం యింకా నిర్బంధంలో పెట్టిందని ఆయన తెలియజేశారు.

మార్క్సిస్టుపార్టీ, రివిజనిస్ట్ పార్టీతో కలసి పార్టీ ఎన్నికలపొత్తు కుదుర్చుకుంటుందని, ఒకటి రెండు రోజుల్లో తర్చలు ప్రారంభ మవుతాయని శ్రీ రామారావు చెప్పారు.

ఇప్పటివరకు జనతా పార్టీ తరపున అభ్యర్థిత్వం కావాలని కోరుతూ 150 దరఖాస్తులు వచ్చినట్లు అందులో సగం జనతా పార్టీలోని ఏ పార్టీకిచెందని ఇండిపెండెంట్లు వున్నారని ఆయన వెల్లడించారు.

శ్రీ తిమ్మారెడ్డి జనతా పార్టీ సభ్యుడేనా అన్న ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా, జనతా పార్టీకి సభ్యత్వం వంటిది ఏమీలేదని కార్యదర్శి శ్రీ రామారావు ప్రకటించారు.

పార్టీకి సద్దత్తునిస్తూ, వలువడు వుత్తరాలను వ్రాస్తున్నట్లు మనియార్థర్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో శ్రీ కటారి మునిస్వామి. (కాసనసభ మాజీ సభ్యులు) పేరి రచయిత శ్రీ మహా ధి తదితరులు వున్నట్లు ఆయన తెలియజేశారు. (వి. వి.)

ప్రజాతంత్ర అభ్యర్థుల విజయానికి కృషి

ప్రదేశ్ యువజన, విద్యార్థిసమాఖ్యలపిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8

ప్రజాతంత్రశక్తులు నిర్ణయాత్మకంగా వటిష్టమైన స్థితిలో వుండే రీతిగా నూతన లోక్‌సభ అభ్యర్థుల విజయానికి కృషిసల్పాలని రాష్ట్ర యువజన సమాఖ్య, ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌లు సంయుక్తంగా యువకులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశాయి.

భారత రాజ్యాంగ ఉద్దేశ్యమణికలో సోషలిజం సెక్యులరిజం అనేయాలను ప్రకటించినప్పటికీ సిద్ధాంత రాహిత్యాన్ని ప్రబోధిస్తూ "యువశక్తి" పేరుతో, యువజన, విద్యార్థుల సామూహిక శక్తిని, శ్రామిక ప్రజల, పేదవర్గాల ప్రయోజనాలకై జరిగే పోరాటాల నుండి రాజకీయంగా, సైద్ధాంతికంగా నిరాయుధుల్ని చేసే శక్తుల ఓటమికి రాష్ట్ర యువజన, విద్యార్థులు కృషి చేయాలని సంయుక్త ప్రకటన పేర్కొంది.

హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు సమావేశమైన యువజన, విద్యార్థి సమాఖ్యల సంయుక్త కార్యవర్గం రానున్న లోక్‌సభ ఎన్నికలపై చర్చించి, పై పేరుకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సామ్రాజ్యవాద, అనుకూల మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు పుంజుకోడానికి చేస్తున్న ప్రయత్నాలనువమ్ము చేసి, తద్వారా శ్రామికవర్గ ప్రయోజనరక్షణకు పజాతంత్ర, దేశ భక్తియుత శక్తుల విజయానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి పాలిన్‌బాబు, విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యన్. శ్రీనివాసులు నాయుడు అధ్యక్షత వహించారు.

ప్రజాతంత్ర పోరాట సాంప్రదాయాలు కలిగిన భారత జాతి భవిష్యత్తును నిర్ణయించే వేదికైన లోక్‌సభకు జరిగే ఎన్నికలను విస్పష్టపాతంగా నిరసించాలని, అందుకు తగిన ఎన్నికల చేయాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వంపై వుందని సంయుక్త కార్యవర్గం భావిస్తోంది.

అందుకుగాను, కేవలం అత్యవసర పరిస్థితిని సడలించడమే కాకుండా పూర్తిగా ఎత్తివేయాలి ఓటింగ్ లోపాగ్రానేస్వేచ్ఛనిస్తూ ఎన్నికల్లో పోటీ చేయడానికి, పాల్గొనడానికి వీలుగా రాజకీయ ఖైదీల సందర్శిని విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

పత్రికా స్వాతంత్ర్యానికి అనుకూలంగా సెన్సార్ షిప్‌ను తొలగించాలి, ఆకాశవాణి సమాచారాలు కేవలం అధికార పార్టీ ప్రచార సాధనాలుగా ఉపయోగ పడటాన్ని కార్యవర్గం తీవ్రంగా ఖండించినట్లు తీర్మానం పేర్కొంది.

కొత్త సీసాలో పాత సారా మాదిరిగా మహత్తర కూటమి పేరుతో భూసంస్కరణలను, ద్యోంకులజాతీయకరణను, రాజభరణాల రద్దును వ్యతిరేకించిన పార్టీలు నేడు 'జనతా పార్టీ' పేరుతో ఐక్యంగా రావడాన్ని గూర్చి సమావేశం హెచ్చరిక చేసింది.

దోనస్ సాధనకు, సమగ్ర భూసంస్కరణలకు పారిశ్రామికీకరణకు, విద్యోద్యోగసమస్య నిర్మూలన, 18 సంవత్సరాలకే ఓటుహక్కు, ప్రజాతంత్ర శాస్త్రీయ, సోషలిస్టు విద్యా విధానానికి, హరిజన, గిరిజన తదితర పేద ప్రజానీకంపై జరుగుతున్న అమానుషాలకు వ్యతిరేకంగా నిరంతర, సముచిత మహోజ్వల పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల విజయానికి తీవ్రమైన కృషి జరపాలని సంయుక్త సమావేశం నిర్ణయించింది.

అందుకు ఫిబ్రవరి ఆఖరి వారంలో సదస్సులు, జైత్ర యాత్రలు, పాదయాత్రల ద్వారా ప్రచారాన్ని సాగించాలని నిర్ణయించింది.

రాష్ట్ర యువజన సమాఖ్య, విద్యార్థి సమాఖ్యలు ముందు ప్రకటించినకార్యక్రమాలన్నిటిని లోక్‌సభ ఎన్నికలదృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

రాష్ట్ర సంయుక్త కార్యవర్గం తీసుకొన్న నిర్ణయాలను యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యన్. రామకృష్ణారెడ్డి, విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ వి రామసర్మింహారావు నేడిక్కడ తెలియచేశారు.

సభ్యత్వ కార్యక్రమాన్ని మాత్రం ఫిబ్రవరి 15 వరకు కొనసాగించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేసింది.

4 లక్షల యువజన సమాఖ్య సభ్యత్వానికి గాను ఇప్పటి వరకు లక్ష, 20 వేలు, 65 వేల విద్యార్థి సమాఖ్య సభ్యత్వానికి గాను 31 వేలు పూర్తి అయినట్లు వెల్లడించారు.

కళాశాల టీచర్లచే ముఖ్యమంత్రికి మెమొరాండం

హైదరాబాద్, ఫిబ్రవరి 8

ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేసే టీచర్లకు అయి. జి. సి వేతనాలు అమలు పరిచే సమయంలో వారి పని పరిస్థితులకు దాగా పరిశీలించిన అనంతరమే నిర్ణయం చేస్తామన్న నిబంధనలను తొలగించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాలేజి విశ్వ విద్యాలయ టీచర్ల అసోసియేషన్ అడ్‌హాక్ కమిటి బృందం ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును నేడు కలుసుకుని మెమొరాండం సమర్పించింది.

అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు ఎం.ఎల్ సి శ్రీ జె మాణిక్యారావు ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు, మంగళగిరి

Roc No. 1808/75-FI

Dated 8.2.77

మంగళగిరి మున్సిపలిటీ (బాక్టరు (మోడెల్ 14 డి) ఎ సి. జి. 1476 కు అవసరమయిన స్పేర్‌పార్టులు సప్లయిచేసే టెండర్లు తయారుగానున్నవి. టెండర్లు అదేరోజు 4.30 గంటలకు తెరవబడును. టెండరు షెడ్యూల్సు తేది 17.2.77 గురువారము సాయంత్రము 4 గంటల వరకు ఇవ్వబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలో యందు అడిగి తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు రు 6000/-
టెండర్ ఫీజు రు 150/-
ఫారము ఖరీదు రు. 10/-

(సం) పి సూర్యనారాయణ
టి యస్. సి.
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి
మంగళగిరి మునిసిపాలిటీ

ప్రజాతంత్ర పోరాటం

ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటన అభివృద్ధినిరోధకులకు ప్రతిగా పోరాటం

బొంబాయి సభలో శ్రీ డాంగే ఉద్ఘాటన

బొంబాయి, ఫిబ్రవరి 8

ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను, అవకతవక పద్ధతులను కమ్యూనిస్టుపార్టీ ఖండిస్తుందని, అదే సమయంలో పార్టీ ఏకాభిప్రాయం మితవాద అభివృద్ధి నిరోధకులు అధికారంలోకి రాకుండా వుండేలా వుంటుందని, భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్ ఎ. డాంగే నిన్న ఇక్కడ చెప్పారు.

నేర్ పార్క్ మైదానంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రామికవర్గం అంతర్జాతీయతా దృక్పథం కల్గిన కమ్యూనిస్టు పార్టీ కొన్ని సూత్రబద్ధమైన ప్రాతిపదికల పైననే ఎన్నికల పద్ధతిలో, సంపటనగా ఏర్పడ్డం చేస్తుందని ఆయన వివరించారు. సభకు జాతీ కార్మికులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

ప్రధాన్య బోనస్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ కార్మికవర్గం డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనట్లయితే ఎన్నికలు జరుగుతుండగానే జాతీ కార్మికులు సమ్మె చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

జనతా పార్టీని తీవ్రంగా విమర్శిస్తూ మొరార్జీదేశాయ్, ఎస్ కె పాటిల్ వంటి జనతా పార్టీ నాయకులు సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలు అందరికీ తెలిసినవే. మహారాష్ట్ర భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని కార్మికులు, యువజన పట్టాభి రామ కొంపు "రాజులు, యువరాజ పట్టాభిషేకాలను" కమ్యూనిస్టుపార్టీ విశ్వసించదని శ్రీ డాంగే స్పష్టం చేశారు. కటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకం కాదని దాన్ని నిర్బంధంగా అమలు జరపడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

సామ్రాజ్యవాదులు నయానలస వాదులకు వ్యతిరేకంగా శ్రీమతి గాంధీ పోరాడినప్పుడు వేదికకు సహాయం చేసేందుకు రాజ్యాంగాన్ని సవరించినప్పుడూ కమ్యూనిస్టుపార్టీ ఆమెను బలపరిచింది కాని ఆమె ఒక నియంతలాగా మార్లాడితే మాత్రం కమ్యూనిస్టుపార్టీ ఊరుకోదు దేశం సామ్రాజ్యవాదుల చేతుల్లోకి పోకుండా కాపాడే ఉద్దేశ్యంతో అత్యవసర పరిస్థితిని పార్టీ బలపరచింది అని ఆయన అన్నారు.

కార్మికులు, ప్రతిపక్షపార్టీల నాయకులను, జైళ్ళపాలు చేసింది కమ్యూనిస్టుపార్టీ కాదు. కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలే 2 వేల మంది నిర్బంధింపబడ్డారు అని శ్రీ డాంగే అన్నారు.

రైలు ప్రమాదంలో గాయపడినవారికి ఎక్స్-గ్రేషియో ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 8

ముదాసుకు వెళ్ళే రెండు సూపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు అయిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్, జి టి ఎక్స్‌ప్రెస్‌లు విజయవాడ, గూడూరు స్టేషన్‌లో నేడు ప్రమాదాలకు గురయ్యాయి.

ఈ వార్తను నిన్న కొంతఖచ్చితం. సంగా రాకపోకలు జరుగుతున్నాయి.

ఒంగోలు స్టేషన్ వద్ద నిలిచి వున్న గూడ్సు బండిని వెనుక నుండి నేటి ఉదయం 4.15 గంటలకు జి. టి. ఎక్స్‌ప్రెస్ ఢీ కొనడం వల్ల 14 మంది గాయ పడ్డారని అందులో నలుగురి ఎముకలు విరిగాయని అధికార ప్రకటనలో తెలియజేస్తున్నారు.

తరువాత జి టి, ఎక్స్‌ప్రెస్ ముదాసుకు వెళ్ళిపోయింది. స్వల్పంగా గాయపడ్డ 25 మంది అక్కడికక్కడే చికిత్సపొంది అనంతరంఅదే బండిలో ప్రయాణం చేశారు.

గాయపడ్డ 9 మందిని విజయవాడ రైల్వే ఆసుపత్రిలో చేర్చారు.

తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌కు చెందిన మధ్యలోగల రెండు బోగీలు కావలి, వెంకటేశ్వరపాలెం స్టేషన్లమధ్య నేటి ఉదయం 10.30 గంటలకు పట్టాలు తప్పాయి. ఎవరూ గాయపడలేదు.

పట్టాలు తప్పిన బోగీలకు ముందుగల బోగీలతో రైలు ముదాసుకు 12.30 గంటలకు బయలుదేరి వెళ్ళిపోయింది. వెనుక భాగంలోగల ప్రయాణీకులను ప్రత్యేక రైలులో తరువాత పంపడం జరిగిందని అధికార సమాచారం తెలియజేస్తున్నది. ప్రమాదానికి కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

తీవ్రంగా గాయపడ్డ వారికి రు. 400, స్వల్పంగా గాయపడ్డ వారికి రు. 200 చొప్పున దక్షిణమధ్య రైల్వే ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది.

గాయపడ్డ వారికి సహాయ పడేందుకు సికింద్రాబాదు, విజయవాడ నుండి రైల్వే అధికారులు, డాక్టర్లుహుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతాలకు వెళ్లారు.

ఫిబ్రవరి 14న ప్రమాదాలపై రైల్వే భద్రతా విభాగం అడిషనల్ కమిషనర్ బెంగుళూరు వారు దర్యాప్తు జరుపుతారని రైల్వే ప్రకటనలో తెలియజేయబడింది.

జంట మార్గంలోని ఒకేలైనుపై రైళ్ళ రాకపోకలు జరుగుతున్నాయి.

సూళ్ళూరుపేటలో చేనేత కార్మికుల సదస్సు

సూళ్ళూరుపేట, ఫిబ్రవరి 8

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో ఇటీవల శ్రీ వృత్తిస్థులబ్రహ్మణ్యం అధ్యక్షతన చేనేత కార్మికుల సదస్సు జరిగింది.

జిల్లా చేనేత కార్మిక నాయకులు శ్రీ దశరథమయ్య, జాలూకా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గజేశం, కార్యదర్శి శ్రీ పార్థసారథి, జాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కోదండ రామిరెడ్డి ప్రసంగిస్తూ సంఘ నిర్మాణం అవశ్యకత, చేనేత కార్మికుల సమస్యలను గురించి వివరించారు.

సదస్సులో సంఘ అధ్యక్షులుగా శ్రీ పాలూరి వెంకటయ్య, కార్యదర్శిగా శ్రీ రామమూర్తిని, మరో 9 గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

మన్నారు పోలూరులో

సూళ్ళూరుపేట జాలూకా మన్నారు పోలూరు గ్రామంలో చేనేత కార్మిక సంఘ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ జక్కిడి గజేశం అధ్యక్షత వహించారు.

జాలూకా చేనేత కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పార్థసారథి, జాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కోదండ రామిరెడ్డి వక్తృతులు ప్రసంగించారు.

సౌత్ సెంట్రల్ రైల్వేవర్కర్స్ యూనియన్ ఏలూరు బ్రాంచి ఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, ఫిబ్రవరి 8

ఏలూరుస్టేషన్ సమీపాన వున్న పెస్టన్ లైన్‌లోగల సౌత్ సెంట్రల్ రైల్వేవర్కర్లు యీ నెల 6 న సమావేశమై సౌత్ సెంట్రల్ రైల్వేవర్కర్స్‌యూనియన్ ఏలూరుబ్రాంచిని ఏర్పాటుచేసుకున్నారు.

ఈ సమావేశానికి గుణదలనుండి తాడేపల్లిగూడెంవరకూ వున్న కార్మికులు హాజరయ్యారు. యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షతవహించారు.

యూనియన్ జోనల్ కార్యదర్శి శ్రీజోశ్యభట్ల సత్యనారాయణ రైల్వే కార్మిక సమస్యలను, ప్రత్యేకించి ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వివరించి, పి.డబ్ల్యు ఐ టి.డి.డి, ఇ. ఇ. వెస్టర్లలో కార్మికులను అనవసర బాదలకు గురిచేయటాన్ని తీవ్రంగా ఖండించారు.ఏలూరుపట్టణకార్మిక నాయకులుశ్రీపూడి అప్పలస్వామి, శ్రీ పి. కృష్ణంరాజు మహిళా కార్యదర్శి శ్రీ దేశింగురాజు, సహాయ కార్యదర్శి శ్రీ ఎ. వి. ఆర్. శర్మ, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వి. రమణయ్య ప్రసంగించారు.

అనంతరం శ్రీ ఎం. తాతయ్య (గ్యాంగ్ మేస్త్రీ) అధ్యక్షులుగా, శ్రీఎస్. ఆన్(క్లీనర్) శ్రీ పి. కృష్ణంరాజు (ట్రేడ్ యూనియన్ నాయకులు) శ్రీ రామారావు (స్విచ్‌మన్) ఉపాధ్యక్షులుగా, శ్రీవి. సదానందస్వామి (డి.టి ఎం.) కార్యదర్శిగా, శ్రీపి. ప్రసాద్ (గ్యాంగ్‌మన్) శ్రీ ఎస్. ఎ. నాగేశ్వరరావు (గ్యాంగ్‌మన్), శ్రీ పి. ఎస్. శివరావు (ఎస్. ఇ ఎల్. ఆర్) సహాయ కార్యదర్శులుగా, శ్రీ వి. ఎస్. ఆర్. ఎ. బ్రహ్మం (గ్యాంగుమన్) కోశాధికారిగా, మరో 6 గురు కార్యవర్గ సభ్యులుగా కార్యనిర్వాహక కమిటీ ఎన్నుకోబడింది.

ఇ. ఎల్. ఆర్. (పి.డబ్ల్యు ఐ) ఇంజనీరింగ్ కార్మికులకు 120 రోజుల సర్వీసు పూర్తిఅయిన వెంటనే నెలసరిజీతాలు యివ్వాలని, వారికి యిస్తుపడిస్తున్న రోజు కూలీని కనీసం రు. 6 అకు పెంచాలని, పీసియారిటి ప్రకారం వారిని పర్మనెంటు చేయాలని, గ్యాంగ్ కార్మికులకు దుస్తులు తప్పకుండా యివ్వాలని, గ్యాంగ్ బాక్స్ నుండి 8 కిలోమీటర్ల దూరంలో పనిచేసిన వారికి టి ఏ లు మంజూరు చేయాలని, 8 కిలోమీటర్ల పైబడి దూరం ఎవ్వరినైనా బదిలీ చేసినచో బదిలీ అలవెన్సు యివ్వాలని, కొన్ని పి.డబ్ల్యు ఐ లు పెంచిన 4 గంటల అదనపు పాలాన్ని వెంటనే తగ్గించాలని, కుల, మత భేదాలు పాటిస్తూ టి. డి. డి. వెస్టన్‌లోవున్న గ్యాంగ్ నంబరు 6 లో పని చేస్తున్న గ్యాంగేటు మెయిలయిన వారి విని అన్యాయంగా తరలించడాన్ని ఖండిస్తూ వారి బదిలీలు అరికట్టి కొడుకుకు తీర్మానం చేశారు.

జనతాపార్టీ గుర్తుపై కాంగ్రెస్‌ఫర్ డెమొక్రసీ పోటీ

శ్రీ బహుగుణ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

కొత్తగా ఏర్పాటయిన "కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ" పార్టీ జనతా పార్టీ ఎన్నికల గుర్తుపైపోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్ యన్. బహుగుణ నేడు యిక్కడ పత్రికా వారితో చెప్పారు.

న్యాయవర్తమైనచిహ్నంలభించక ఈనిర్ణయం తీసుకోవలసి వచ్చిందనీ, ఏది ఏమయినప్పటికీ తమ పార్టీ ప్రత్యేక ఉనికి, వ్యక్తిత్వం ఎన్నికలప్రణాళిక కలిగి వుంటుందని ఆయన అన్నారు.

ప్రత్యేక ఎన్నిక చిహ్నం కేటాయించాలని ఎన్నికల కమిషన్‌తో పార్టీ సుదీర్ఘ చర్చ జరిపిందని, అయితే ఎన్నికలగుర్తు కేటాయింపుకై అనుసరించాల్సిన పద్ధతులను పూర్తి చేయలేక పోయినందున తమ ప్రత్యేక గుర్తును కేటాయించలేదని ఆయన అన్నారు.

జనతాపార్టీతో సీట్ల సర్దుబాటుకు సంబంధించి అవగాహన కుదిరిందా అని ప్రశ్నించగా చర్చలు కొనసాగుతున్నాయని పార్టీ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

ఏపక్షం వహించని సర్వోదయ

మార్కెట్ ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 9

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ వేడు అందజేసిన 8-2-77 నాటి బోర్డు ధరలు (క్వింటాల్‌కు వంచి అమ్మబడినవి, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి-అమ్మకపు	
విజయవాడ	గ్రా. 96.00	80.00

బియ్యం

విజయవాడ	గ్రా. 170.00	140.00

అపరాలు

	కందులు-మినుములు	
విజయవాడ	240.00	275.00
గుంటూరు	270.00	280.00
	పెసలు	శనగలు
విజయవాడ	176.00	155.00
గుంటూరు	175.00	140.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	400.00	320.00

ధనియాలు

విజయవాడ	650.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	373.00	350.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	915.00
నందిగామ	330.00	320.00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	—	025.00	1130.00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములకు	538.00
వెండి ప్యూర్ (కిలో)	1251.00

గుంటూరు జిల్లా వినుకొండలో నూతనంగా నిర్మించబడిన చలనచిత్ర ప్రదర్శనశాల

సురేష్ మహల్

10-2-77 ఉదయం 10.30 గం॥కు

ప్రారంభోత్సవం



ప్రాంతీయులు: గౌ॥ శ్రీ పిడతల రంగారెడ్డి, [అర్థిక శాఖామాత్యులు]
శ్రీ సి. శరణ్యాన్, [D. I. G. of Police]
శ్రీ పి. చంద్రశేఖరరావు [నవయుగ ఫిలింస్]
శ్రీ టి. సుబ్బరామిరెడ్డి, [హైదరాబాద్ ఫిలింస్]
శ్రీ డి. రామానాయుడు, [ఫిలిం ప్రొడ్యూసర్]

: మేనేజింగ్ పార్టనర్స్:
పి. బి. చంద్రశేఖర్ - డి. రాజేశ్వరిరామానాయుడు

మత్స్య రేవుల అభివృద్ధికి రు.30కోట్లప్రపంచబ్యాంకుసాయం

రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లు శ్రీ ఇ.వి. రామిరెడ్డి వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి

విశాఖపట్నం, విజాంపట్నంల వద్ద మత్స్యరేవులు ఇతర తీరప్రాంత సౌకర్యాలను అభివృద్ధి పరచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 30 కోట్ల సహాయాన్ని ప్రపంచ బ్యాంకును కోరినున్నది.

రాష్ట్ర అటవీ గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ ఇ వి రామిరెడ్డి నేడిక్కడ పై విషయాన్ని ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. యం. అహ్మద్, మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ బి. నాగరాజారావులతో వర్సలు జరిపిన శ్రీ రెడ్డి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, విశాఖపట్నం మత్స్య రేవు రెండవ దశకు 36 కోట్ల రూపాయలు అవసర మవుతాయని చెప్పారు. ఇందులో 18 కోట్ల రూపాయలు అవసరపు ట్రాలర్లకు, 6 కోట్ల రూపాయలు తీర ప్రాంత సౌకర్యాల పెంపుకు అవసర మన్నారు.

గుంటూరు జిల్లాలోని విజాంపట్నం మత్స్యరేవు అభివృద్ధికి రు. 8 కోట్ల కోరనున్నట్లు తెలిపారు

ఆంధ్రా తీర ప్రాంతంలో మత్స్య వనరులు, మార్కెట్‌పై ప్రపంచ బ్యాంకు సహకారంతో రాష్ట్రప్రభుత్వం సర్వే జరపనున్నదని తెలిపారు.

రాష్ట్రంలో చిన్నతరహా మత్స్యప్రాజెక్టు ఏర్పాటును పరిశీలించేందుకు బరాస ఆహార వ్యవసాయ సంస్థ నిపుణుల బృంద మొకటి ఫిబ్రవరి 15న విశాఖపట్నంను సందర్శించనున్నదని తెలిపారు

కాంగ్రెసు వాదులకు మంసుస్వామి విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 9

కాంగ్రెస్‌పార్టీ మండి శ్రీ జగ్‌జీవన్‌రాం పై దొంగదెబ్బతో కాంగ్రెస్‌వాదులు విరుచుకుపడరాదని మత్స్యశాఖామంత్రి శ్రీ డి. ముసుస్వామి మొన్న తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మండి శ్రీ రాంపై దొంగదెబ్బ మహాసముద్రంలో ఒక బిందువులాంటిదని ఆయన అభివర్ణించారు

దోనేటి దోనే బాక్, అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఇంతకు ముందు శ్రీ॥ శేరి కామరాజ్, శ్రీయుతులు మొరార్జీదేశాయ్, సంజీవరెడ్డి లాంటి మహా మహులు కాంగ్రెస్ మండి బయటికి వెళ్ళినప్పటికీ, అయినా పార్టీ మరింత బలంగా పెరుగుతోందని ఆయన గుర్తు చేశారు.

రేడియో

శుక్రవారం - ఫిబ్రవరి 11
శ 1898 మాఘ 22

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00వందేమాతరం, 6.10భక్తిరంజని: 6.55 సంక్షేప వార్తలు: 7.15 గాంధీ మార్గం: 7.30 చిత్రసీమ: 8.30 మండా వనజ - గానం: 9.00ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రాథమిక పాఠశాలలకు: 12.20 హిందీ పాఠం: 1.0 చిత్రసీమ: 2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 సంగీత సుధ: 5.30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి): 8.00 మీరు కోరిన పాటలు: 8.45 లలిత సంగీతం - అష్టపదులు - బాల మురళీ కృష్ణ. 9.30 దక్షిణ ప్రాంత సంగీత సభ - హెచ్. కె. నారాయణన్ గానం: 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

ప్రసారము I

6.55 వందేమాతరం, 6.10 భక్తి రంజని: 6.55 సంక్షేప వార్తలు: 7.15 గాంధీ మార్గం: 7.40 చిత్రతరంగిణి: 8.30 కె. కణ్ణన్ - వేణువు: 9.00 ప్రసార సమాప్తి

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 కె కణ్ణన్ వేణువు-1.00 చిత్రతరంగిణి: 2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి: 5.30 సంగీత శిక్షణ (సీనియర్లకు): 6.45 ఎమ్ ఎల్. వసంత కుమారి - గానం: 6.00 యువవాణి: 8.15 పొన్నా - పాగర: 9.10 స్పాట్ లైట్ 9.00 దక్షిణ ప్రాంత సంగీత సభ. హెచ్ కె. నారాయణన్ - గానం: 10.30 ప్రసార సమాప్తి.





విజయవాడ - అన్నపూర్ణ (ఎ.సి.)లో ఉదయం గం॥ 8-30 నిలకు ప్రారంభం